


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 20-02-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 158 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సాంకేతికతే తిరుగులేని శక్తి



- డిజిటల్ ఇండియా దిశగా మా ప్రయాణం
- ప్రతీ పౌరుడు డిజిటల్ పరిజ్ఞానం పొందాలి : మోదీ
- డిజిటల్ తెలంగాణయే లక్ష్యం : కేటీఆర్
- సాంకేతికతతోనే అభివృద్ధి సాధ్యం : రవిశంకర్ ప్రసాద్
- హైదరాబాద్ వేదికగా డబ్ల్యూసీఐటీ సదస్సు




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దిన టీ ఫైబర్ గ్రిడ్ పథకం టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ నెట్‌వర్క్ (టీడీఎన్)ను ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. హైటెక్స్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఐటీ కాంగ్రెస్ సదస్సులో టీ ఫైబర్ పనితీరును మంత్రి కేటీఆర్ వివరించారు. ప్రస్తుతం ప్రపంచంలో సాంకేతికత తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. సాంకేతికతను ఉపయో గించుకొని ఆప్టికల్ ఫైబర్ ద్వారా ఇంటింటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మిషన్ భగీరథను ఉపయోగించుకొని ఇంటింటికీ బ్రాడ్ బ్యాండ్ సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.

రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, తుమ్మలూరు, మన్నాన్‌పల్లి, సింగూర్‌పూర్‌లో పైలట్ ప్రాజెక్టుగా టీడీఎన్ (టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ నెట్‌వర్క్)ను అమలు చేస్తున్నామని కేటీఆర్ వెల్లడించారు. ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉద్ఘాటించారు. వీలైనంత త్వరగా డిజిటల్ తెలంగాణను తయారు చేయడమే తమ లక్ష్యమని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు డిజిటల్ పరిజ్ఞానం పొందాలనే సంకల్పంతో ఇంటింటికీ ఇంటర్నెట్ సౌకర్యం తరువాయి 2లో

న్యూఢిల్లీ: ప్రపంచ ఐటీ కాంగ్రెస్ సదస్సు ప్రారంభించడం ఆనందంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. హైదరాబాద్ వేదికగా మూడురోజుల పాటు జరగనున్న ఐటీ కాంగ్రెస్ సదస్సును ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. దిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించి అతిథులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులకు భారత్, హైదరాబాద్ ఆహ్వానం పలుకుతోంది. ఈ రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. డిజిటల్ సాంకేతిక ఆవిర్భావానికి, నూతన ఆవిష్కరణలకు భారత్ ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది. దేశంలో లక్ష గ్రామాలను ఆప్టికల్ ఫైబర్‌తో అనుసంధానించాం. డిజిటల్ ఇండియా దిశగా మా ప్రయాణం కొనసాగుతోంది. ఇది కేవలం ప్రభుత్వం ఒక్కదానివల్లే సాధ్యం కాదు. ప్రజలు, సంస్థలు భాగస్వాములు కావాలి అని మోదీ పిలుపునిచ్చారు.

## ఈ స్ఫూర్తిని ఇలాగే కొనసాగించాలి

- రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా సాగాలి
- ఎవరి దయాదాక్షిణ్యాలు మనకొద్దు
- విభజన హామీల సాధనకు అఖిలపక్ష భేటీ
- కేంద్రంపై ఒత్తిడి పెంచాలి
- నీరు-ప్రగతిపై సీఎం టెలికాన్ఫరెన్స్



అమరావతి: విభజన చట్టంలో అంశాలు, అప్పటి ప్రధాని ఇచ్చిన హామీలు అమలు కానందు వల్లనే ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయమని ఎంపీలు పార్లమెంటులో పోరాటం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ స్ఫూర్తిని అలాగే కొనసాగించాలని, రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రజాప్రతినిధుల పోరాటం, అధికార యంత్రాంగం కృషి రాష్ట్రం ప్రయోజనాల కోసమేనని.. ఎవరి దయాదాక్షిణ్యాలతో మనకు పనిలేదన్నారు. సామర్థ్యమే మనకు శ్రీరామరక్ష అన్నారు. ప్రతి ఒక్కరూ పూర్తి సామర్థ్యంతో పనిచేసి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు.


### నీరు-ప్రగతిపై సీఎం టెలికాన్ఫరెన్స్

నీరు-ప్రగతి, వ్యవసాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రాబోయే 45రోజులు నరేగా పనులు ముమ్మరం కావాలన్నారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని, గ్రామాలలో మౌలిక వసతులు పెంపొందించాలన్నారు. ఉపాధి కూలీలకు సకాలంలో చెల్లింపులు చేయాలన్నారు. అన్నింటినీ ఆనలైన్లో తరువాయి 2లో

## జగన్ సవాల్‌ను స్వీకరిస్తా

అవిశ్వాసం పెట్టండి .. నేను మద్దతు తెస్తా

జనసేన అధినేత పవన్ కల్యాణ్



హైదరాబాద్: ప్రతిపక్ష నేత వైఎస్‌జగన్ విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని, అవిశ్వాసం పెడితే తాను మద్దతు ఇస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జగన్ సవాల్‌కు సమాధానం చెప్పేందుకే తాను ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అన్నిటికీ సిద్ధపడే నేను రాజకీయాల్లోకి వచ్చాను. తరువాయి 2లో

## ఎంత ఇస్తున్నా లేదంటే ఎలా!?

- రాష్ట్రాభివృద్ధిపట్ల మోడీ చిత్తశుద్ధితో ఉన్నారు
- బిజెపి కార్యవర్గ సమావేశంలో ఎంపీ హరిబాబు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల నరేంద్ర మోదీ నేతృత్వంలోని భాజపా సర్కారు చిత్తశుద్ధితో ఉందని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి హరిబాబు స్పష్టం చేశారు. గత నాలుగేళ్లలో ఏ రాష్ట్రానికీ చేయనంత సాయం ఆంధ్రప్రదేశ్‌కు చేశామని.. విజయవాడలో జరిగిన బిజెపి కార్యవర్గ సమావేశంలో ఆయన వ్యాఖ్యానించారు. అయితే గ్లాసులో సగం నీరుందుని తాము చెబుతోంటే... మిగతా సగం ఖాళీ అని తెదేపా వాళ్లు చెబుతున్నారని తనదైన రీతిలో వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి ఏం చేశామనేదానిపై ప్రజలకు వివరించాలని పార్టీ నేతలకు ఉద్బోదించిన హరిబాబు.... రాజకీయ విమర్శలు చేయవద్దని ఈ సందర్భంగా నేతలకు హితవు పలికారు.

కంభంపాటి హరిబాబు నేతృత్వంలో జరిగిన సమావేశానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పార్టీ పదాధికారులు, వివిధ విభాగాల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన



హరిబాబు.... గతంలో చెప్పిన విషయాలన్నింటినీ మరోసారి వల్లెవేశారు. ఆంధ్రప్రదేశ్ కు బిజెపి చేసిన సాయాన్ని వివరించటంతో పాటు 9పేజీల పుస్తకాన్ని పార్టీ నేతలకు అందజేశారు. అలాగే 45 నిమిషాల డాక్యుమెంటరీని సమావేశంలో ప్రదర్శించారు. వివిధ కేంద్ర తరువాయి 2లో

## 'రోటామాక్'పై సీబీఐ శరసంధానం

800కోట్ల రుణాలు ఎగవేత .. పీఎన్‌బీలో మరో కుంభకోణం

కాన్పూర్: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం బయటకొచ్చిన కొద్ది రోజులకే మరో మోసం వెలుగుచూసిన విషయం తెలిసిందే. ప్రముఖ పెన్నుల తయారీ సంస్థ రోటామాక్ అధినేత విక్రమ్ కొఠారీ పలు ప్రభుత్వ బ్యాంకుల నుంచి రూ. 800కోట్లకు పైగా రుణాలు తీసుకుని ఎగవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆయనపై సీబీఐ కేసు నమోదు చేసింది.

బ్యాంక్ ఆఫ్ బరోడా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీబీఐ అధికారులు.. కాన్పూర్‌లోని కొఠారీ నివాసం, కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. కొఠారీకి తరువాయి 2లో




## నవ్వుల రేడు ఇక లేడు

- హాస్యనటుడు 'గుండు' కన్నుమూత
- సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి
- ఆయన ధన్యజీవి : బ్రహ్మానందం
- ప్రముఖుల నివాళులు



హైదరాబాద్: ప్రముఖ హాస్య నటుడు గుండు హనుమంతరావు కన్నుమూశారు. గత కొద్దికాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఉదయం 3:30 గంటలకు ఎస్‌ఆర్‌నగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఎర్రగడ్డ సెయింట్ థెరిసా హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

తెలుగు సినిమాల్లో హాస్యనటుడిగా ఆయన 400 సినిమాల్లో నటించారు. అమృతం అనే టీవీ సీరియల్ ఆయనకు తరువాయి 2లో



### ఎండాడ పాఠశాలలో
# గీతం ఎన్‌ఎస్‌ఎస్ వైద్య శిబిరం



విశాఖపట్నం : స్థానిక ఎండాడలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల జాతీయ సేవా పథకం వలంటీర్ల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు.

గీతం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బి.సాయికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరంలో 450 మంది రోగులకు వైద్య పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, పాఠశాల ప్రిన్సిపాల్ దొండపాటి రమేష్, ఉపాధ్యాయుడు వి.వి.దేముడు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ .ఇ.వి.స్వామి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.మండల్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమన్నార్ రాజగోపాలస్వామిబ్రహ్మోత్సవాలు ప్రారంభం

విజయనగరం:పట్టణంలోని కొత్తపేట అనాసపురపు వీధిలో వేంచేసియున్న శ్రీమన్నార్ రాజగోపాలస్వామి వారి ఆలయంలో ఆదివారం నుంచి మార్చి 2వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని శ్రీమన్నార్ రాజగోపాలస్వామి పేవా సమితి ప్రతినిధి అవనాపు శివప్రసాద్ వెల్లడించారు. గణపతి పూజతో ప్రారంభమైన ఈ ఉత్సవాలువిశ్వక్సేన పూజభగవత్ పుణ్యాహవాచనం, రక్షాబంధన, మంగథాశాసనంతో ప్రారంభమైయ్యాయి. 26వ తేదీన శనివారం సుప్రభాత సేవ, విశేషపూజ, వాస్తు యోగీశ్వర మండప ఆవాహన, ఎదురు సన్నాహంతోపాటు ప్రధానమైన శ్రీరుక్మిణీ, సత్యభామ సమేత మన్నార్ రాజగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత ప్రధానమైసుదర్శన యాగం జరుగుతుందని తెలిపారు. 28వ తేదీ ఉదయం స్వామివారి సుప్రభాత సేవ, నిత్యహోమాలు, పండిత సత్కార కార్యక్రమాలుంటాయని తెలిపారు. ఒకటవ తేదీన శ్రీవిష్ణు సహస్ర నామ హవనము,తీర్థగోష్టి, ప్రసాద వితరణ, మార్చి 2వ తేదీస్వామివారి చూరోణత్సవం, చక్రస్నానం, పూర్ణాహుతి, ధ్వజారోహణ, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో ముచ్చు రామలింగస్వామి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కనకల మురళీమోహన్, పురోహితులు ఫణిహారం ఫణిబాబు,శ్రీధర్ మూరి పాల్గొన్నారు.

# వ్యక్తిగత రక్షణకు డిఫెన్స్ క్రీడలను నేర్చుకోవాలి




గాజువాక: నేరచరిత్ర పెరుగుపోతున్న ప్రస్తుత కాలంలో ఎదుటవారి నుంచి తమనుతాము రక్షించేందుకు ప్రతీ ఒక్కరూ డిఫెన్స్ క్రీడలను నేర్చుకోవాలని, ముఖ్యంగా బాలికలు బాక్సింగ్, కరాటే తదితర క్రీడల పట్ల ఆశక్తి చూపాలని ప్రముఖన్యాయవాది, నేషనల్ అథ్లెటిక్స్ గోల్డ్‌మెడలిస్టు అండిబోయిన లక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం జింక్ క్రీడా మైదానంలో పారిశ్రామిక ప్రాంతం సింథియా నుంచి గాజువాక పరిధిలోని 10ఇంటర్ క్లబ్స్‌కు చెందిన బాక్సింగ్ క్రీడాకారులకు స్పేరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జింక్ క్లబ్ అధ్యక్షులు, బిసి సెల్ నాయకులు అండిబోయిన అప్పారావు, బాక్సింగ్ కోచ్ టి.వి.రమణ అధ్యర్యంలో విశాఖ బాక్సింగ్ అషోసియోషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కండిపిల్లి నూకరాజు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ అథ్లెటిక్స్ గోల్డ్‌మెడలిస్టు అండిబోయిన లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ప్రతీ రోజూ అమాయకులపై దాడులు జరుగుతున్న తరుణంలో ఎవరికి వారు కాపాడుకోవాలని, అందుకు బాక్సింగ్, కరాటే క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అసాంఘిక దాడులకు పాల్పడుతున్న వారినుంచి రక్షణకు ఆడపిల్లలు క్రీడలు నేర్చుకోవాలని, వాటిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం బాక్సింగ్ క్రీడాకారులకు విటమిన్స్‌తో కూడిని ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వివిద క్లబ్‌ల కోచ్‌లు నేవీశ్రీను, వెంకట్, బుజ్జి, స్టీల్‌ప్లాంట్‌శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిల రాజీనామాలకంటే పార్లమెంట్ లో అవిశ్వాసం మేలు

### మాజీమంత్రీ కొణతాల



పాయకరావుపేట :- ప్రత్యేక హోదా సాధనకోసం రాష్ట్ర ఎంపీలు రాజీ నామా చేయకుండా పార్లమెంటులో బిజిపి ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టటం ఉత్తమమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వర్యులు,మాజీ పార్లమెంట్ సభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. సోమవారం విశాఖజిల్లా ఎస్ . రాయ వరం మండలం అడ్డరోడ్డులో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొణతాల మాట్లాడు తూ విభజనతో నష్టపోయిన ఆంధ్ర ప్రదేశ్ కు కేంద్రం న్యాయం చేసే వరకూ రాష్ట్రానికి చెందిన పాలక, ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ సమావేశాల్లో పోరాడాలన్నారు. వారికి మద్దతుగా బయట అన్ని పక్షాలు మద్దతు పలికి పోరాటం సాగించవలసిన ఆవశ్యక తను వివరించారు. గతంలో ప్రత్యేక హోదా బదులుగా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని కేంద్రం అన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంగీకరించకుండావుంటే బాగుండే దన్నారు. సాక్షాత్తు పార్లమెంట్ లో ప్రధాని ఇచ్చిన హామీకే విలువ లేక పోతే మన పార్లమెంటరీ వ్యవస్థల మీద ప్రజలకు విశ్వాసం పోతుంద న్నారు. కేంద్రం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయంపై మౌనంగావున్న ముఖ్య మంత్రి చంద్రబాబు ఇంత కాలానికి పెదవి విప్పారన్నారు. ఇటీవల జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన ఫైండ్ ఫేక్ట్ కమిటీ సమావేశం గురించి మాట్లా డుతూ విభజన హామీలు అమలు చేయని కేంద్ర ప్రభుత్వంపై అన్ని పక్షాలు ఏకాభిప్రాయంతో పోరాడా లని పిలుపునిచ్చిందన్నారు. అలాగే కేంద్రంపై ఒత్తిడి తీసుకురావటానికి వున్న అవకాశాలను పరిశీలించి ముందుకు సాగాలని నిర్ణయించా రన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటుచేసి డిల్లీ స్థాయిలో పోరాటం సాగించ వలసిన అవసరం వుందన్నారు. ప్రత్యేకహోదా, రైల్వేజోన్ , పోల వరం, రాజధాని నిర్మాణం వంటి కీలక అంశాల్లో దేశంలోని ఇతర పార్టీల మద్దతుతో కేంద్రంపై పోరాటానికి చొరవచుపాలని మాజీమంత్రి కొణతాల చంద్రబాబు కు విజ్ఞప్తి చేసారు.

## 20న కొయ్యూరులో ఎంపి గీత పర్యటన

కొయ్యూరు : అరకు ఎంపి కొత్తపల్లి గీత ఈ నెల 20న కొయ్యూరు మండలం పర్యటనకు రానున్నారని ఎంపిడిఒ ఇమ్మానుయేల్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు దొడ్డవరం నుంచి మూకుడుపల్లి వెళ్లే రహదారి పనులకు ఎంపి శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఏపీడబ్ల్యుజెఎఫ్ ధ్యేయం

### రెండోరోజూ సాగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు
### నేడు కూడా కొనసాగింపు

విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం శాఖ 2018 సంవత్స రానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం కూడా జోరుగా సాగింది. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర శాఖ అధ్యక్షులు పి.నారాయణ్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగరశాఖ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, ఎ.సాంబశివరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ సంయుక్త కార్యదర్శి ఎం.ఎ.ఎన్.పాత్రుడు, ఉప సంపాదకుల అసోసియేషన్ నగరశాఖ అధ్యక్షులు జి.జనార్థనరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విశాఖ అర్బన్‌తో పాటు సబ్బవరం, మధురవాడ, భీమిలి ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పెద్దసంఖ్యలో సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు. వారికి ఫోటో గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ పని చేస్తోందని మున్ముందు సిటీతో పాటు విశాఖ గ్రామీణ ప్రాంతాల్లో కూడా సేవలను విస్తరించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులు ఇళ్లు, ఇళ్లస్థలాలు, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్ మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులకు నిరంతరం సేవలు అందిస్తోందని, ఇకపై ప్రతీ జర్నలిస్టుకు అనునిత్యం ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

**మంగళవారం కూడా కొనసాగింపు**

జర్నలిస్టుల కోరిక మీదట మంగళవారం కూడా ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు గంట్ల శ్రీనుబాబు, పి.నారాయణ్‌లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని అర్బన్, రూరల్ జర్నలిస్టులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీతమ్మధారలోని నార్ల వెంకటేశ్వర భవన్‌లో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

# నేడు ఉచిత మెడికల్ క్యాంపు



నర్సీపట్నం : నర్సీపట్నం విశాఖ కో అపరేటివ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఫ్రీ మెడీకల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం బ్రాంచ్ మేనేజర్ జి సత్యన్నారాయణ తెలియజేసినట్లు సిపిఐ పి.ఐ పట్టణ కార్యదర్శి రుత్తల పెద్ద బుజ్జి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ మెడికల్ క్యాంప్ ఉదయం 10 గంటల నుండి కో అపరేటివ్ బ్యాంక్ వద్ద నిర్వహిస్తారన్నారు. ఈ మెడికల్ క్యాంపుకి విశాఖపట్నం కేర్ ఆసుపత్రి నుండి అన్ని విభాగాల డాక్టర్ లు వస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం వెళ్లి మెడికల్ చెకప్‌లు చేయించుకుంటే వేల లో ఖర్చు అవుతుందని, బ్యాంక్ వారు ఈ అవకాశాన్ని కల్పించినందున పార్టి కార్యకర్తలు, ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఆగని ఇసుక దందా

యలమంచిలి రూరల్ : వరహానదిలో ఇసుక దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఎస్.రాయవరం, యలమంచిలి మండలాల సరిహద్దుల్లో తవ్వకాల ప్రక్రియ యధేచ్చగా సాగిపోతుంది. ఎక్కడికక్కడ ఏర్పాటు చేసిన నిల్వల పాయింట్ల ద్వారా వాహనాల్లో దర్జాగా తరలిపోతుంది. ఎస్.రాయవరం మండలం దార్లపూడి యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామాల మధ్యల వరహానదలో ఇసుక కోసం ఎద్దుల బండ్లు జాతరను తలపించేలా దర్శనమిస్తున్నాయి.

ఇటీవల ఏటికొప్పాక గ్రామంలో అక్రమ రవాణాకు అడ్డు తగడంతో రవాణా కాస్త బ్రేక్ పడింది. మళ్లీ ఇటీవల ఈ ప్రక్రియ ఊపందుకుంది. ఎస్.రాయవరం మండలం దార్లపూడి గ్రామంలో ఇసుక వ్యాపారం దర్జాగా సాగిపోతుంది. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మొదటి పేజీ తరువాయి

## సాంకేతికతే తిరుగులేని శక్తి

కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. ప్రపంచంలోని దిగ్గజ ఐటీ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్నాయని స్పష్టం చేశారు. ఐటీకి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కరీంనగర్, వరంగల్‌లో ఐటీ సేవలను విస్తరిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. వరల్డ్ ఐటీ కాంగ్రెస్ సదస్సు హైదరాబాద్ వేదికగా జరగడం తెలంగాణకు గర్వకారణమని మంత్రి అన్నారు.

## నవ్వుల రేడు ఇక లేడు

మంచి పేరు తెచ్చిపెట్టింది. మూడు సార్లు టీవీ కార్యక్రమాలకిచ్చే నంది అవార్డులు అందుకున్నారు. 1956లో కాంతారావు, సరోజిని దంపతులకు హన్మంతరావు జన్మించారు. 1974లో నాటకరంగం వైపు ఆకర్షితుడయ్యాడు. నాటకాల్లో ఆయన వేసిన మొదటి వేషం రావణబ్రహ్మ.

మద్రాసులో ఆయన నాటకాన్ని చూసిన జంధ్యాల అహనా పెళ్లంట సినిమాలో మొదటి వేషం ఇచ్చారు. అనంతరం వరసగా సినిమా అవకాశాలు రావడంతో 50 సినిమాలు నటించిన తరువాత తన నివాసం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మార్చారు. ఆయన భార్య ఝాన్సీరాణి (45) 2010లో మృతి చెందారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఆయన మాట్లాడుతూ తాను కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నప్పటికీ తన అనారోగ్య విషయాన్ని ఎవరికీ తెలియజేయలేదన్నారు. దీంతో విషయం తెలుసుకున్న చిరంజీవి ఆయనకు ఆర్థిక సాయం అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.4లక్షల ఆర్థిక సహాయం అందజేసింది. హనుమంతరావు మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

గుండు హనుమంతరావు మంచి ఆర్టిస్ట్. మంచి వ్యక్తి. ఏ సన్నివేశం ఇచ్చినా కామెడీకి కామెడీ.. సెంటిమెంట్‌కి సెంటిమెంట్ పండించేవారు. ఇంత మంచి ఆర్టిస్ట్ ఒక రేంజ్‌కి ఎదుగుతారని అనుకున్నాం కానీ అలా రాలేకపోవడం నిజంగా దురదృష్టం. ఆయన లేకపోవడం చాలా బాధాకరం. రాజేంద్రుడు గజేంద్రుడు సినిమాలో గుండు పాత్రను ఆయన కోసమే రాశాను. ఎలాంటి కామెడీనైనా పండించగల వ్యక్తి గుండు హనుమంతరావు. ఇప్పటికీ ఆయన కామెడీ స్టైల్ వేరు అంటూ అశృనయనాలతో స్మృత్యంజలి ఘటించారు.

## ఈ స్ఫూర్తిని ఇలాగే కొనసాగించాలి

ఆన్‌లైన్లో పెట్టాలని, పూర్తి పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి పని జియో ట్యాగింగ్ చేయాలని, ఏదో ఒక నెపంతోనో, ఎవరో ఒకరి ఫిర్యాదుతోనో నిధులు నిలపొద్దని సూచించారు. గతంకన్నా కౌలు రైతులకు పంట రుణాలు నాలుగైదు రెట్లు అధికంగా ఇచ్చామని, వారిలో పూర్తి సంతృప్తి ఉందని, ఈ స్ఫూర్తిని ఇలాగే కొనసాగించాలన్నారు. పంట రుణాల లక్ష్యం 100% చేరుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. మార్కెట్ జోక్యం కోసం మరింత పటిష్టమైన వ్యవస్థ తీసుకురావాలన్నారు.

**జల రక్షణ పనులు ముమ్మరం చేయాలి**

పండ్ల తోటల సాగు ఎంత పెరిగితే అంత లాభం ఉంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కోటి ఎకరాల్లో ఉద్యాన సేద్యం జరగాలని, జల సంరక్షణ ఉద్యమం రెండోదశ పనులు ముమ్మరం చేయాలని, చెరువుల పూడికతీత, ముళ్ల కంపల నరికివేత వేగవంతం చేయాలన్నారు. పశుగ్రాసం, సైలేజ్, గ్రీన్ పౌడర్, డీఎంఆర్ పంపిణీ చేయాలని, పాల ఉత్పాదకత పడిపోకుండా చూడాలని సీఎం సూచించారు. పశుగణాభివృద్ధిలో 20% అధిక రాబడి సాధించాలన్నారు.

**విభజన హామీల సాధనకు అఖిలపక్ష భేటీ**

విభజన హామీల సాధనకోసం కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. అయితే, ఈ సమావేశం ఎప్పుడు నిర్వహించాలి? ఏయే పార్టీలను పిలవాలనే అంశంపై తెదేపా వర్గాల్లో సుదీర్ఘ చర్చ సాగుతోంది. 20న జరగనున్న పార్టీ సమన్వయ సమావేశంలో అఖిలపక్ష సమావేశం తేదీ ఖరారు, ఏయే పార్టీలను ఆహ్వానించాలనే అంశంపై ఓ స్పష్టత రానుంది. ఈ నెల 22న మరోమారు పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తారు. ఈ అఖిలపక్ష సమావేశం 21న నిర్వహిస్తారా లేదా 22నా లేదంటే 23వ తేదీ మధ్యాహ్నం నిర్వహిస్తారా? అనే అంశంపై కసరత్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 24, 25, 26 తేదీల్లో విశాఖలో భాగస్వామ్య సదస్సు జరగనున్నందున ఈలోపే అఖిలపక్ష సమావేశం ఉంటుందని సమాచారం.

**కేంద్రంపై ఒత్తిడి పెంచాలి**

రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత అఖిలపక్ష సమావేశం నిర్వహించాలనుకోవడం ఇదే ప్రప్రథమం. దీనికి ఏయే పార్టీలను ఆహ్వానించాలనే చర్చా తెలుగుదేశం వర్గాల్లో నడుస్తోంది. అసెంబ్లీలో కేవలం తెదేపా, వైకాపా, భాజపా పార్టీల ప్రాతినిధ్యం మాత్రమే ఉంది. కాంగ్రెస్, వామపక్షాలు, జనసేన, లోక్ సత్తా, తదితర పార్టీల నుంచి ప్రాతినిధ్యం లేదు. అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉన్న పార్టీలతో పాటు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీలను ఈ సమావేశానికి పిలిచే అంశంపైనా తెదేపా వర్గాల్లో చర్చ నడుస్తోంది.

## 'రోటోమాక్'పై సీబీఐ శరసంధానం

సంబంధించిన మూడు చోట్ల అధికారులు సోదాలు చేస్తున్నారు. కాగా.. ఈ కేసు విషయమై కొఠారీ, ఆయన భార్య, కుమారుడిని అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎలంటి అరెస్టులు జరగలేదని అధికారులు వెల్లడించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా సహా అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి విక్రమ్ కొఠారీ రూ. 800కోట్ల రుణాలు తీసుకున్నారు. అయితే వీటికి కొఠారీ అసలు గానీ.. వడ్డీ గానీ ఇంతవరకూ చెల్లించలేదని.. అంతేగాక గత కొన్నిరోజులుగా ఆయన కనిపించడంలేదని వార్తలు వచ్చాయి. పీఎన్‌బీ కుంభకోణంలో కీలక నిందితుడిగా ఉన్న ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీలాగే ఆయన కూడా దేశం విడిచి వెళ్లిపోయినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో పరారైనట్లు వస్తున్న వార్తలపై విక్రమ్ కొఠారీ స్పందించారు. తాను ఎక్కడికి వెళ్లలేదని, కాన్పూర్‌లోనే ఉన్నట్లు చెప్పారు. దీంతో కేసు నమోదు చేసుకున్న సీబీఐ అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు.

## ఎంత ఇస్తున్నా లేదంటే ఎలా!?

ప్రభుత్వ శాఖల తరపున ఆంధ్రప్రదేశ్‌కు అందించిన సాయం, దానికి సంబంధించిన గణాంకాలను దీని ద్వారా చూపించారు. రాష్ట్రానికి సంబంధించి విభజన చట్టంలో చెప్పినవన్నీ చేసినా బిజెపిపై విమర్శలు రావటం బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తరపున విద్యా సంస్థల్ని ఏర్పాటు చేయటమే కాకుండా వాటిలో తరగతులు కూడా ప్రారంభించామని గుర్తు చేశారు. ఇక మౌలిక వసతులకు సంబంధించి లక్ష కోట్ల రూపాయలతో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకూ ఐదు వేల కోట్ల రూపాయలే వచ్చాయని తెదేపా నేతలు చేస్తోన్న విమర్శల్లో అర్థం లేదని.... నిధులన్నీ విడతల వారీగా వస్తాయని వివరించారు. రాజధానిలో పరిపాలనా భవనాలకు డిజైన్లు పూర్తి కాకముందే రెండున్నర వేల కోట్ల రూపాయలు ఇచ్చామని మరో వెయ్యి కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇక మౌలిక వసతుల కల్పనకు సంబంధించి నౌకాశ్రయం, రైల్వే జోన్, ఉక్కు కర్మాగారం ఏర్పాటు మాత్రమే పెండింగ్‌లో ఉందన్నారు. విభజన చట్టంలో ఈ మూడింటిపై పరిశీలన చేయమని మాత్రమే ఉందని అయినా కేంద్రంలోని భాజపా సర్కారు.. వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు లాభసాటి కాదని నివేదిక వచ్చినా, దుగరాజపట్నంలో నౌకాశ్రయానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా, విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటుకు ఒడిస్సా నుంచి అభ్యంతరాలు వచ్చినా.... కేంద్ర ప్రభుత్వం మాత్రం వాటిని రాష్ట్రంలో నెలకొల్పేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందన్నారు. రెవిన్యూ లోటు విషయంలో ఐదేళ్లలో 22వేల కోట్ల చెల్లించే విధంగా చర్యలు

చేపట్టామని అందులో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా గురించి రాష్ట్ర విభజన సమయంలో మాట్లాడని వారు ఇపుడు ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేయటం సరికాదన్నారు. ప్రత్యేక ప్యాకేజి పేరుతో హోదాకు సరిపడా న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఎన్ని చేసినా... ఇంకా చేయాల్సినవి కూడా ఉన్నాయని అంగీకరించారు. గ్లాసులో సగం నీళ్లున్న విషయాన్ని తాము చెబుతోంటే... సగం ఖాళీ ఉందని ఇతర పార్టీల నేతలు అంటున్నారని.... ఇది వారు చూసే కోణంలోనే తేడా అని వ్యాఖ్యానించారు.

## జగన్ సవాల్‌ను స్వీకరిస్తా

జగన్ సవాల్‌ను స్వీకరిస్తున్నా. అవిశ్వాస తీర్మానం ప్రవశపెట్టడానికి వైకాపా సిద్ధమని ప్రకటించింది. మద్దతులేదన్నారు. ఆ మద్దతు నేను సంపాదిస్తా. అంతకన్నా ముందు మనం ఇంకొకటి చేయాలి. పార్లమెంట్ నిబంధనల ప్రకారం ఒక్క ఎంపీ కూడా కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టవచ్చు. మీరు బలమైన నాయకులు. దమ్ముంది. కావాలంటే మేం రోడ్లపైకి కూడా వస్తాం. ఇప్పుడు పార్లమెంట్ నడవడంలేదు గానీ, సెక్రటరీ జనరల్ ఉన్నారు. మీరు వెళ్లి మార్చి 5న అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వండి. 4న నేను దిల్లీకి వస్తా. సీపీఐ, సీపీఎం, బీజేడీ, ఆమ్ ఆద్మీ, తెదేపా, తదితర పార్టీలకు చెందిన ఎంపీల మద్దతు సంపాదిస్తా. నాలుగో తేదీన అవిశ్వాస తీర్మానం ఇవ్వండి. 5న పార్లమెంట్‌లో చర్చకు రావాలి. ఇందుకు 50 మంది ఎంపీల మద్దతు కావాలి. ఇప్పటికే తెదేపా, వైకాపా పార్టీలు సిద్ధమని ప్రకటించారు. ఇద్దరు కలిస్తే 25 మంది ఎంపీలు ఉన్నారు. అంతేకాకుండా తెరాస నేత కవిత కూడా మద్దతు ఇచ్చారు. తెరాస ఎంపీలు ఉన్నారు. గుంటూరులో బహిరంగ సభ జరిగినప్పుడు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, రాహుల్‌గాంధీ మద్దతు ఇస్తామన్నారు. వాళ్లనూ అడుగుదాం. ముందు మీరు అవిశ్వాస తీర్మానం పెట్టండి. మేం మద్దతు సంపాదిస్తాం. తెదేపా నా భాగస్వామి అన్నారు కదా. మీరు అవిశ్వాసం పెట్టండి. మీకు నేను అండగా ఉంటాను. కావాలంటే నేను కర్ణాటక, తమిళనాడుకు వెళ్తాను. అందరికీ వివరించి మద్దతు తెస్తా. ఇది తెలుగు జాతి సమస్య . మీ పార్టీ సమస్య కాదు. తెదేపాతో నాకు సంబంధంలేదు. వారికి ఎన్నికల్లో మద్దతు మాత్రమే ఇచ్చాను అని చెప్పారు.

విజయభాను

సంపాదకీయం

# కర్ణాటకకు ఊరట

కావేరీలోకి తగినన్ని నీరు చేరనప్పటికీ, తమిళనాడుకు నీరు విడుదల చేయాలనడం భావ్యం కాదని కర్ణాటక ప్రభుత్వం వాదించింది. ట్రిబ్యునల్ అవార్డులు, చట్టాలు అన్ని పక్షాలకు న్యాయం చేయాలె. ప్రజలు తమకు అన్యాయం జరిగిందని భావిస్తే, ఎంత బలమైన చట్టాలైనా అమలుచేయడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు కర్ణాటకకు ఊరట కలిగించడం వల్ల, తమిళనాడుకు మిగతా 177.2 టీఎంసీల జలాలు విడుదల చేస్తుందనే భరోసా ఏర్పడుతున్నది. కావేరీ జలాల పంపకం వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కర్ణాటకకు ఊరట కలిగిస్తున్నది. అయితే కావేరీ జల వివాద ట్రిబ్యునల్ కేటాయింపు విధానాన్ని న్యాయస్థానం దాదాపు గా ఆమోదించడం వల్ల తమిళనాడుకు కూడా భారీ నష్టం కలిగించినట్టు కాదు. 2007లో వచ్చి న ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి కర్ణాటక 192 టీఎంసీల (అడుగుల) నీరు వదలాల్సి ఉంది. కాగా, సుప్రీంకోర్టు తాజాగా కర్ణాటకకు తమిళనాడు వాటా నుంచి 14.75 టీఎంసీలు కేటాయించింది. దీంతో ఇక కర్ణాటక బిల్లిగుండ్లు ప్రాజెక్టు నుంచి మెట్టూరు డ్యామ్‌కు 177.2 టీఎంసీలు వదలాల్సి ఉంటుంది. మొత్తంగా చూస్తే కావేరీ జలాల నుంచి తమిళనాడు గతంలో 419 టీఎంసీల కేటాయింపు ఉండగా, ఇప్పుడు కొంచెం తగ్గి 404.25 టీఎంసీలు పొందుతుంది. కేరళకు 30 టీఎంసీలు, పుదుచ్చేరికి ఏడు టీఎంసీల కేటాయింపు యథాతథంగా ఉన్నది. తీర్పును ఏ పక్షమూ ఉల్లంఘించకూడదని ముగ్గురు సభ్యుల ధర్మాసనం స్పష్టంగా చెప్పింది. బెంగళూరు ప్రపంచ స్థాయి నగరం అనీ, నీటి అవసరాలు అనేకవిధాలుగా పెరిగాయనీ న్యాయస్థానం అభిప్రాయపడ్డది. మంచినీటి అవసరాలు అన్నిటికన్నా ప్రాధాన్యం పొందుతాయని కూడా స్పష్టంచేసింది. బెంగళూరుకు పెరుగుతున్న అవసరాలను ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదు. ఈ నగరం అరువై శాతం భూగర్భ జలాలతో తన అవసరాలు తీర్చుకుంటుందని భావించింది. కానీ, నగర జనాభా భారీగా పెరుగడం వల్ల భూగర్భ జలాలు అడుగంటాయనీ పేర్కొంటూ, బెంగళూరు నగరానికి న్యాయస్థానం 4.75 టీఎంసీల నీటిని కేటాయించింది. బెంగళూరు నగరం కావేరీ బేసిన్‌కు బయట ఉన్నది కావడం గమనార్హం. ఈ వివాదాన్ని సుప్రీంకోర్టు విచారించడానికి కేంద్రం మొదట్లో అభ్యంతరం చెప్పింది. 1956 అంతర్రాష్ట్ర జల వివాద చట్టం, రాజ్యాంగంలోని 262(2)ను ఉమ్మడిగా పరిగణనలోకి తీసుకుంటే, ట్రిబ్యునల్ అవార్డు అంతిమమని, దీనిపై అప్పీళ్ళను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించకూడదని కేంద్రం వాదించింది. కానీ కోర్టు గతంలోనే ఈ వాదనను తిరస్కరించింది. 136 అధికరణం ప్రకారం న్యాయం పొందడం రాజ్యాంగ హక్కు అనీ, శాసనంద్వారా దీనిని హరించడం సాధ్యం కాదని స్పష్టంచేసింది. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు, కర్ణాటక ప్రజలు తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందడం నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పును అర్థం చేసుకోవలసి ఉంది. పదిహేనేండ్ల పాటు ఈ కేటాయింపుల్లో మార్పులుండవని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఈ తీర్పు ప్రభావం రెండు రాష్ట్రాలలో ఉండవచ్చునని భావించి ఇప్పట్లో మార్పు ఉండదని స్పష్టంగా చెప్పి ఉంటుంది. కేటాయించిన అవసరాలకు వాడకుండా, ఇతర అవసరాలకు మళ్లించకూడదని కూడా కోర్టు స్పష్టంగా చెప్పడం గమనార్హం. ట్రిబ్యునల్ నదీజలాలను న్యాయబద్ధ ఉపయోగం ప్రాతిపదికగా పంపిణీ చేయడం సబబే అని న్యాయస్థా నం సమర్థించింది. న్యాయబద్ధత, హేతుబద్ధత అం శాలను ప్రాతిపదికగా తీసుకోవడం సబబే అని పేర్కొన్నది. భూగర్భజలాలను పరిగణనలోకి తీసుకోవడం ఇదే మొదటిసారి. ఇప్పటివరకు ట్రిబ్యునళ్లు ఈ అంశాన్ని స్పృశించలేదు. తమిళనాడులో 20 టీఎంసీల భూగర్భ జలాలను ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదని అంటూ, పది టీఎంసీలను వాడుకోవచ్చునని సుప్రీం కోర్టు పేర్కొంది. పది టీఎంసీలు భూగర్భజలాల ద్వారా తీసుకోవచ్చు కనుక, తమిళనాడుకు తగ్గించింది 4.75 టీఎంసీలేనని కోర్టు అభిప్రాయం. ట్రిబ్యునల్ అవార్డుపై ప్రధాన అభ్యంతరం కర్ణాటక నుంచి అయినప్పటికీ, తమిళనాడు, కేర ళ, పుదుచ్చేరి కూడా తమకు అన్యాయం జరిగిందని వాదిస్తున్నాయి. తాజా తీర్పు కూడా ఏ పక్షానికి పూర్తి సంతృప్తిగా ఉండక పోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఇక్కడ ప్రధానంగా నష్టపోయామని బాధపడుతున్నది కర్ణాటక. తమిళనాడు మద్రాసు రెసిడెన్సీలో భాగంగా ఉన్నప్పుడు, మైసూరు సంస్థానంతో కుదిరిన ఒప్పందం 1974 నాటికి కాలం చెల్లిపోయింది. నీటి లభ్యతకు అనుగుణంగా తమ పంటల వ్యవస్థ ఉన్నందువల్ల తమ వాటా తగ్గించకూడదనేది తమిళనాడు వాదన.



వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం పెదజాలారిపేటలో ఆదర్శగ్రామాన్ని సందర్శించారు. అక్కడున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మహిళలతో, యువకులతో సమావేశమయ్యారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజులలో వైఎస్సార్‌పార్టీ అధికారంలోకి వస్తుందని, జగన్మోహన్‌రెడ్డి సిఎంగా అందరూ చూసే రోజు దగ్గరలో వుందని చెప్పారు. జగన్ సీఎం అయినట్లయితే యువకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నీలరెడ్డి, సిటీ నాయకులు దాసరాజు, గురునాథ్, శ్రీధర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోని శివరామకృష్ణ, పోలిరెడ్డి, యూత్ అధ్యక్షులు రమణారెడ్డి, శ్రీను, ధనరాజు, ఆదినారాయణరెడ్డి, కారి శ్రీను, మంగరాజు, వాసు, వాసుపల్లి శ్రీను, సంతోష్‌కుమార్, కోటేశ్వరరావు, అశోక్, ఏసుబాబు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్వారీల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగ రాదు

**ఆర్డీవో సూర్యారావు**

నర్సీపట్నం : క్వారీల మూలంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సూర్యారావు తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. రోలుగుంట మండలం కొవ్వూరు గ్రామం దగ్గరలో ఉన్న క్వారీ పేలుళ్ల మూలంగా గ్రామంలోని ఇళ్ల గోడలు, పునాదులు బీటలు వారుతున్నాయని, పశువులు ఇబ్బంది పడుతున్నాయని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు.

దీనిపై తక్షణం విచారణ చేయాలని తాసిల్దారు అప్పల నాయుడు ను ఆదేశించారు. అదే గ్రామానికి చెందిన బైపూడి కుమారి తన వాటా భూమిని తనకు అప్పజెప్పకుండా తన అన్న ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. తాను విధవరాలైనప్పటికీ దరఖాస్తు చేసు కున్నా పించను మంజూరు కాలేదని కూడా విన్నవించుకోగా ఈ విషయమై విచారణ జరిపి వెంటనే న్యాయం చేయా ల్సిందిగా తహసీల్దార్‌ను ఆదేశించారు.

భూ తగాదాలు, సరిహద్దు తగాదాలు, పిత్రార్జిత పంపకాలు మొదలైన వాటిపై దరఖాస్తులు వచ్చాయి కార్యక్రమంలో పరిపాలనా ధికారి వి. ప్రకాశరావు, నర్సీపట్నం, రోలుగుంట తహ సీల్దార్‌లు వి.వి.రమణ, పి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హోండా ప్రీమియం లీగ్ విజేత శ్రీకాకుళం





భీమునిపట్నం : భీమిలి ఉడా మైదానంలో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల హోండా షోరూంల ఉద్యోగుల డ్రీమ్ ప్రిమియం లీగ్ క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ పోటిల్లో శ్రీకాకుళం త్రిష హోండా జట్టు ట్రోఫీని కైవసం చేసుకుంది.ఈ పోటిల్లో విశాఖపట్నం జిల్లా నుండి నాలుగు జట్టులు,విజయనగరం జిల్లా నుంచి ఒకటి ,శ్రీకాకుళం జిల్లా నుంచి రెండు జట్టులు పాల్గొగా నాకౌట్ పద్ధతిలో ఈ పోటీలు నిర్వహించారు.ఫైనల్ పోటీలలో విశాఖ రాదేశ్యామ్, శ్రీకాకుళం త్రిష జట్టులు పాలుగున్నాయి.ఇందులో శ్రీకాకుళం చెందిన త్రిష హోండా షోరూం జట్టు గెలుపొందింది. ఈ కార్యక్రమంలో హోండా షోరూం ప్రతి నిధులు సాయి తేజ,వీరేంద్ర పాటిల్,వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలో పర్యటించిన ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి : రాష్ట్రంలో 3 లక్షల మంది ఎస్సీ కులస్థులకు రుణాలు మంజూరు చేసిన ఘనత చంద్రబాబుదేనని ఎమ్మెల్యే పీలా అన్నారు. సోమవారం ఉదయం పట్టణంలో దళితవాడలైన అంబేద్కర్‌నగర్, అరుంధతి నగర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ముందుగా డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్, బాబుజగద్దీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో గల ఎస్సీ, నిరుద్యోగ యువతీయువకులకు, బ్యాంకులు రుణాలందించేందుకు ఆలస్యం చేస్తే వారికి హామీగా తానుంటానన్నారు. ఎస్టీ కులస్థుల వివాహం నిమిత్తం 50 వేల రూపాయల ఆర్థిక సహాయం కూడా తెలుగుదేశం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇప్పటికే నియోజకవర్గంలో చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు, డాక్టర్ కెకెవిఎ నారాయణరావు, కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకె జోగినాయుడు, బుద్ద శ్రీను, కర్రి మల్లేశ్వరరావు, బొడ్డేడ మురళీ పాల్గొన్నారు.

## 30 కేజీల గంజాయి పట్టివేత



పట్టుబడిన గంజాయి నిందితులతో పోలీసులు

రోలుగుంట : మండలంలో ఒడ్డిప జంక్షన్ వద్ద సోమ వారం తెల్లవారుజామున పెట్రోలింగ్ జరపగా ఆటోలో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా పట్టుబడినట్లు రోలుగుంట ఎస్సై హరికృష్ణ తెలిపారు. ఏపి31టిజె 0171 నెంబరు గల ఆటోలో 30కేజీల గంజాయిని తరలి స్తుండగా పట్టుకున్నామన్నారు. ఈ గంజాయి రవాణాలో సంబంధం ఉన్న ఆటో ముందు వెళ్తున్న ఏపి27డి 3789 మారుతి సుజికి కారును కూడా పట్టుకున్నామన్నారు. వీరి వద్ద 30 కేజీల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లా రౌతలపూడి మండలం జనార్ధన్ పట్నంకు చెందిన చిమ్మి చంద్రరావు, శంకవరం మండలం కొట్టంగి గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్రీనులను పట్టుపడగా గంజాయి కొనుగోలు చేసే యాజమాని దుంగా మాణిక్యం పరారైనట్లు ఎస్సై తెలిపారు.

కవి సమయం

## డబ్బుకు లోకం దాసోహం

డబ్బు జబ్బు భలే ప్రమాదం
లోకమంతా డబ్బు చుట్టునే పరిభ్రమణం
డబ్బు తోనే జీవితమన్న భావన
డబ్బుంటేనే విజయమన్న ఆలోచనా ధోరణి
మానవులను మార్చేస్తోంది డబ్బు యంత్రాలుగా
అనుక్షణం డబ్బే లోకంగా బ్రతుకుతుంటే
మానవతా విలువలు, మమతానుబంధాలు
ఆప్యాయతలు, కుటుంబ విలువలు
అన్నీ అవుతున్నాయి సమాధి
డబ్బుకు లోకం దాసోహం
కాగితాల వెనుక మానవుల
స్వస్వరూపం మటుమాయం
నైతిక విలువలకు త్రిలోదకాలిచ్చి
అక్రమ మార్గాల వెంట సంపాదన బహు ప్రమాదం
ప్రతీ పైసా వెయ్యింతల కష్టాన్ని
వసూలు చేసి మరీ వెళుతుంది
సక్రమ మార్గమందు న్యాయార్జితం
లక్ష రెట్లు సుఖాన్ని తృప్తిని ఇస్తుంది
క్షణిక లోభాలకు తలొగ్గి
పేరాసతో డబ్బుకు కక్కూర్తి పడితే
అధ:మ పాతాళానికి పతనం

... కవిత రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: పంచమి రా.2.51; రేవతి మ.12.44; వర్జ్యం లేదు. | **మంగళవారం 20-02-2018**

**మేషం** : భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు సమసిపోతాయి. ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది.

**వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది.

**మిధునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు.

**కర్కాటకం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి.

**కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

**ధనుస్సు** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

**మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.

**కుంభం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్, కంప్యూటర్ రంగాల వారికి ఆశాజనకం. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి.

**మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.



## విశ్వసిస్తేనే భగవద్దర్శనం

సంకీర్తన

భగవంతుడు సాధు రక్షణార్థం, ధర్మ సంస్థాపనార్థం ఏ రూపంలోనైనా గోచరించగలడు. అదే భగవంతుని అవతార విశిష్టత. ఆయనను సంపూర్ణంగా విశ్వసించకపోతే బాధపడక తప్పదు. విశ్వసిస్తే ఆత్మగత సంబంధం ఏర్పడుతుంది. దేవుడి శక్తి మనలో నిండి ఉంటుంది. కనుక అప్పుడు ఎవరిలోనైనా దైవత్వం కనపడుతుంది. ఇలాంటి భావం అందరిలో ఏర్పడకపోవడానికి కారణం, దేవుడు లేడని కాదు మనకు దేవుడు కనపడాలన్న కోరిక బలంగా లేకపోవడం. కోరికలు మహారాజును కూడా కటిక పేదవాడిగా మార్చగలవు. కనుక భక్తులు కోరికలకు దూరంగా భగవంతుడికి దగ్గరగా ఉండేందుకు ప్రయత్నించాలి. మనకు అవసరమైనవన్నీ భగవంతుడే అడక్కుండా సమకూరుస్తాడు. మనం కోరుకున్న కోరికలలో ఏవైనా తీరలేదంటే అవి మనకు మేలు చేయనివని దేవునికి అనిపించి ఉండాలి. అందుకే పరమాత్మ మనకు అనుగ్రహించ లేదని తెలుసుకోవాలి. ఈనాడు భగవంతుని గురించి వినడానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. అయినా వారిలోని అశాంతిని పారదోలుకోలేకుండా వున్నారు. ఎన్నో ఉపదేశాలు వింటున్నారు. ఎన్నో సేవాకార్యక్రమాలు వ్యక్తిగతంగా, సామాజిక పరంగా చేస్తున్నారు. అయినా వారిలో శాంతి లేదు. వినడమొక్కటే సరిపోదు. భక్తితో భగవంతుడిని సేవించినప్పుడే బ్రతుకు పునీతమవుతుంది.

మనఃపూర్వకంగా భగవంతుణ్ణి ధ్యానించే వారికి అసంతృఎప్తి అనేది వుండదు. తన గురించి మనకెంత తెలుసునని ఆయన ఆలోచించడు, ఆయనకోసం మనమెంత తపిస్తున్నామనేదే ఆయన వీక్షణ. దేవుడు మన భక్తి విషయంలో సదా మేల్కొనేట్టుగా మన పూజలు వుండాలి. అంతేగానీ ఉన్నాడో లేడోనని పదిమందిని పోగేసి మీమాంసలు చేయవద్దు. సంశయాత్ములకు భగవంతుడు సందేహాస్పదుడే! దైవ కార్యాలకు వచ్చే విఘ్నాలను దైవమే పోగొట్టాలి.

తన శక్తి పైన గాక పరమాత్మ శక్తి పైన ఆధారపడి జీవించే వాడు భక్తుడు. మూడవ నేత్రం ముక్కంటికే గాదు, మనుష్యులందరికీ ఉంది. అదే జ్ఞాన నేత్రం. ఎవరికి జ్ఞాననేత్రం తెరుచుకుంటుందో వారు గర్వాన్ని దగ్ధం చెయ్యగలరు.

సర్వం జ్ఞాన ప్లవే నైవ వృజినం సంతరిష్యసి జ్ఞానమనే తెప్పచే పాపరాశిని దాటగలవని శ్రీకృష్ణుడు గీతలో బోధించాడు. భగవంతుని యందు సంపూర్ణ విశ్వాసం వుంచిన వాడికి జగమంతా వెలుగులే!

# అంబేద్కర్ ఆర్థిక వేత్త

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రా యూనివర్శిటీ : అంబేద్కర్ విశిష్ట ఆర్థిక వేత్తగా నిలుస్తారని, ఆయనను కేవలం సామాజిక సంస్కర్త, న్యాయ కోవిదుడిగా పరిగణించడం సరిపోదని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో ఏయూ సెంటర్ ఫర్ సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇంక్లూజివ్ పాలసీ స్టడీస్ నిర్వహించిన ప్రత్యేక ప్రసంగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తమ మేధస్సుతో అందరికీ అంబద్కేర్ అబ్బురపరచారన్నారు. అంబేద్కర్ భారతీయుడు కావడం మనకు ఎంతో గర్వకారణమన్నారు. విశిష్ట అతిధి బ్రిహాన్ మహారాష్ట్ర కాలేజ్ ఆఫ్ కామర్స్ పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య అనిరుద్ధ బాలచంద్ర దేశ్‌పాండే మాట్లాడుతూ సామాజిక సమానత్వం లేనపుడు రాజకీయ సమానత్వం మంచి ఫలితాలను అందించలేదని అంబేద్కర్ భావించారన్నారు. ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒకే విలువ కల్పించాలని ఆయన ఆశించారన్నారు. రాయల్ కమీషన్‌కు అయన అందించిన సూచనలు చారిత్రాత్మకంగా నిలచాయన్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య పి.డి.ఎస్ పాల్ మాట్లాడుతూ అర్ధశాస్త్రానికి విశిష్ట కృషిచేసారని, ఆ స్థాయిలో అంబేద్కర్‌ను ఈ రంగంలో స్మరించడం లేదన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ కుల ప్రాతిపదికన శ్రామికుల విభజన సరికాదన్నారు. ఇది అనేక ఆర్ధిక సమస్యలకు కారణమవుతోందని అంబేద్కర్ హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు. అనంతరం ఆచార్య దేశ్‌పాండేనువర్సిటీ వర్సిటీ తరపున సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

# టి.డి.పి. సమీక్షా సమావేశం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గంలో మూడు మండలాల అభివృద్ధి కోసం రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక టి.డి.పి కార్యాలయంలో మూడు మండలాల నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందు లో పద్మనాభం మండలం కృష్ణాపురం లో ఉన్న 12 ఎకరాలు మరియు అనంతవరం లో ఉన్న గల 350 ఎకరాలు భూమిలో ఏదో ఒక పరిశ్రమను స్థాపించి స్థానికులకు ఉపాధి కలిపించడానికిని అలాగే జి.వి.యం.సి 4 వ డివిజన్ లో ఉన్నతుమ్మరి గెడ్డ జలాశయంను లోతు పెంచి చుట్టు గట్టు గట్టి రిజర్వ్ వాయిగా మార్పు చేయుటకు,అలాగే 4వ, 5వ 6వ వార్డు సరైన సదుపాయులు కలిప్పిచడం,14వ డివిజన్ పోతినమలయ్యపాలెం లో రైతుబజార్ నిర్మాణం కోసం, ఆనందపురం మండలం లో వెల్లంకి లో 300 మంది వేములవలస పంచాయతి 300 మంది ,ఆనందపురం పంచాయతి 100 మంది ,గిడిజాల కు 50 మంది కి ఇళ్ళ స్థలాలు మంజూరుకోసం ,భీమునిపట్నం లో ఉన్న లాల్ బహుదూర్ శాస్త్రి మార్కెట్ నందు చేపలు అమ్మకం గురించి వుడా తో నాలుగున్నర కోట్ల రూపాయల పనులను మార్కెట్ గురించి ప్రోపోజ్ పెట్టారు దాన్ని అమలు చేయడానికి తీర్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు మండలాలలో అర్హులైన పేదలను గుర్తించి వారికి ఎన్టీఆర్ గృహాలను వారికి అందేటట్లు కృషి చేయాలని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో మాజీమంత్రి ఆర్. ఎస్. డి.పి. అప్పలనర్సింహరాజు, గంటాప్రతినిధి సి.హెచ్. విజయ్ బాబు, భీమిలి ఎంపిపి యరబాల కృష్ణవేణి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కోరాడ నాగభూషణరావు, గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర్ నాయుడు ,టి.డి.పి.జిల్లా రూరల్ మహిళా అద్యక్షురాలు కురిమిన లీలావతీ,బమ్మిడి ఉమా,కొప్పల ప్రభావతి,జహనారా, జడ్పీటీసీ సరగడ అప్పారావు అడవివరం సొసైటీ అద్యక్షులు కర్రి.అప్పలస్వామి భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, నాయకులు అనీల్ ప్రసాద్, దళిత నాయుకులు బాగం.గోపాలరావు యోగి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తగరపువలస 7వవార్డు అంబేద్కర్ స్కూల్ లో దళిత తేజం కార్యక్రమంలో గంటా పాల్గొన్నారు. అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహం నకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## కాపు యువతకు కంప్యూటర్ శిక్షణ

**- శిక్షణా కాలంలో 10 వేల ఉపకార వేతనం**

**- శిక్షణ అనంతరం ఉపాధి**

**- శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**



విశాఖపట్నం కాపు యువతీ యువకులకు కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. శిక్షణా కాలానికి రూ. 10 వేలు ఉపకార వేతనం కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. శిక్షణానంతరం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. పదో తరగతి అర్హత కలిగి ఉండాలన్నారు. 18 నుండి 35 ఏళ్ల లోపు యువతీ యువకులంతా కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ తీసుకోవచ్చునన్నారు. కాపు యువతీ,యువకులంతా ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ట్యాలీ, ఎంఎస్ ఆఫీస్, స్పోకెన్ ఇంగ్లీషుల్లో శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆయన విడుదలచేశారు. శిక్షణ తీసుకోవాల్సిన వారు రామా టాకీస్ ఎదురుగా గల కార్యాలయానికి వచ్చి సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ స్థలంలో పాకల తొలగింపు



పెందుర్తి : ప్రభుత్వ స్థలంలో వేసిన పూరి పాకలను రెవెన్యూ, పోలీసులు సంయిక్తంగా సోమవారం తొలగింపు చర్యలు చేపట్టారు. నితో తమ పాకలు తొలగించ వద్దని ఆక్రమణ దారులు అధికారులపై విరుచుకు పడ్డారు. దినిపై ఈ తొలగింపు కార్యక్రమం ఉద్రిత్తంగా సాగింది. చివరికి మహిళలు ప్లోక్లేనర్ పైకి దుసుకు వచ్చి తమ నిరసన వ్యక్తం చేసారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం, చినముషిడివాడ దరి సూజాతనగర్ సి2 జోన్‌లో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. సుజాతనగర్ కాలనీకి సూమారు 20 ఎకరాలకు పైగానే ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలంలో సి.పి.ఐ పార్టి ఆద్వర్యంలో నిరు పేద ప్రజలు పూరి పాకలు వేసుకోని జివించే వారు. ఈ పాకలను రెవెన్యూ అధికారులు పలు మార్లు తొలగించేసారు. మరల పేదలు హైకోర్టును ఆశ్రయించి, ఇదే స్థలంలో పాకలు వేసారు. దీనితో ఈ ప్రాంతంలో ఆక్రమణలు జోరందుకోవడంతో పెందుర్తి మండల తహాశీల్దారు సుధకర నాయుడు, పోలీసులు సహాకారంతో సోమవారం పాకలు తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ విసయం తెలుసుకున్న సి.పి.ఐ నాయకులు పేదలు పాకలు తొలగించవద్దని అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పేదలు కూడ తమ నిరసన తీవ్రంగా వ్యక్త పరిచారు. దీనితో చాల సేపు ఇక్కడ ఉద్రిత్త వాత వరణం నెలకొంది. ఈ తొలగింపు కార్యక్రమంలో విశాఖపట్నం ఆర్.డి.ఓ వెంకటేశ్వర్లు, పోలీస్ ఎ.సి.పి ఆర్జున, సి.ఐ సూర్యనారాయణ, ఎస్.ఐ రామారావు మరికొంత మంది పాల్గోన్నారు.

## ఆధునీకరించిన విభాగం ప్రారంభం

### వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : పరిపాలనా భవనంలో ఆధునీకరించిన ఎస్ 2 విభాగాన్ని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు సోమవారం ఉదయం ప్రారంభించారు. వర్సిటీ పూర్వవిద్యార్థి, అకడమిక్ సెనేట్ సభ్యులు కుమార్ రాజ తన సొంత నిధులతో దీనిని అభివృద్ధి చేశారు. రూ 8 లక్షలు వెచ్చించి ఎస్ 2 విభాగాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించారు. కుమార్ రాజాను వర్సిటీ వీసీ అభినందించారు.

కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, అకడమిక్ డీన్ ఆచార్య కె.నిరంజన్, ఎస్ 2 విభాగం సూపరింటెంట్ అప్పల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలపై త్వరలో ఉన్నతస్థాయి అధికారులతో సమవేశం

### మంత్రి గంటా హామీ



సింహాచలం : సింహాచలం 72 వ డివిజన్ లో ప్రజలు పడుతున్న వివిధసమస్యలపై స్థానిక టిడిపి నాయకుడు అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ మరియు ఇతర నాయకులతో కలిసి భీమిలి నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొని 72 వ డివిజన్ లో వివిదారకాలైన ప్రజా సమస్యలపై మంత్రి గంటాశ్రీనివసరావు గారిని కలిసి సమస్యలను వివరించారు సమస్యలలో భాగంగా సి సి రోడ్లు నిర్మాణంచేపడదామంటే దేవస్థానం తో సమస్యవస్తుందని ఎన్టీఆర్ హోసింగ్ స్కీం క్రింద అర్హులకు 2 .5 లక్షలు వస్తున్నా కూడా ఎదురౌతున్న సమస్యలవలన అది కుదరటంలేదని అలాగె దేవస్థానము ఏర్పాటు చేసిన కంచెవలన రైతులు ఇబ్బంది పడుతున్నారు అని బి ఆర్ టి ఎస్ మరియు జిరాయతి రైతులు సమస్యలు మొదలగు సమస్యలపై మంత్రి గంటాశ్రీనివసరావు గారిని కలిసి వివరించామని ఈ సమస్యలపై త్వరలో ఉన్నతస్థాయి అధికారుల సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించి ప్రజలకు న్యాయం చేస్తామని గంటా గారు హామీఇచ్చారని పాశర్ల తెలిపారు ఆయనతోపాటుగా టిడిపి నాయకుల లండ శ్రీను ఇతరనాయకులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి అంతరిక్ష పోటీలలో గీతం విద్యార్థుల ప్రతిభ



సాగర్‌నగర్ : ఇటీవల ఖరగ్‌పూర్ ఐఐటి లో జరిగిన జాతీయ స్థాయి అంతరిక్ష పోటీలలో (నేషనల్ స్టూడెంట్స్ స్పేస్ ఛాలెంజ్) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని అందుకున్నారు. ఖరగ్‌పూర్ ఐఐటిలో వింగోఫోటెక్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో దేశం నలుమూలల నుంచి 16 విశ్వవిద్యాలయాల జట్లు పాల్గొన్నాయి. మూడు రౌండ్లలో జరిగిన పోటీలలో సాలిడ్ వర్క్స్, కెటియా, ఫ్యూజన్-360, ఆటోక్వాడ్ విభాగాలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గీతం జట్టులో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు డి.భరత్, ఎ.విష్ణువర్ధన్, డివిఎస్ సాయికీర్తన్, జె.దుర్గాసాయి, జి.భానుభరద్వాజ్ ప్రథమ స్థానంతో పాటు 11 వేత రూపాయల నగదు బహుమతిని, బంగారు పతకాన్ని అందుకున్నారు. విద్యార్థులను సోమవారం జరిగిన కార్యక్రమంలో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్.సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు.

## గీతంలో ఛత్రపతి శివాజీ 388వ జయంతి



సాగర్‌నగర్ : పోరాట యోధుడు, మహ రాష్ట్రులకు ప్రీతి పాత్రమైన నాయకుడు ఛత్రపతి శివాజీ 388వ జయంతిని సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.

భారతీయతను, దేశభక్తిని నిండుగా కలిగి ఉండి బ్రిటీషు వారిపై పోరాడిన శివాజీ చిరస్మరణీయుడని గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు పేర్కొన్నారు.

గీతం ఆవరణలోని శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరిట కోటి 20 లక్షలు నిరుద్యోగులకు టోకరా ...



పెందుర్తి : నిరుద్యోగ యువకులకు ఇప్పిస్తామని నమ్మబలికి సూమారు 50 నుంచి కోటి 20 రూపాయులు వసూలు చేసిన 15 మంది గ్యాంగ్ ఇద్దరిని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలంలో సూమారు 50 మంది నుంచి వీరందరికి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి విశాఖపట్నం నగరం బి.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగి తెడ్లపు రామారావు అతని అల్లుడు వానపల్లి సత్య మురళి శివ కూమార్ తో పాటు మరో 13 మంది వరకు నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పి కోటి 20 లక్షల రూపాయులు వసూలు చేసారు. హైదారాబాద్ నగరంలో ఉన్న న్యూక్లియర్ కంపెనిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని పై వ్యక్తులు ఓకొక్కరు నుంచి 2 లక్షలు నుంచి 4 లక్షల వరకు వసూలు చేసారు. కొంత మందికి నఖిలి ఉద్యోగ నియమక పత్రాలు ఇచ్చారు. ఈ పత్రాలు పట్టుకోని నిరుద్యోగులు ఆ కంపెనీకి వెళ్లడంతో కంపెని వారు ఈ పత్రాలు డూప్లికేటు అని చెప్పడంతో నిరుద్యోగులు ఖంగుతిని పెందుర్తి పోలీసులను గత ఏడాది డిసెంబరు నెలలో ఈ నిరుద్యోగులు అంతా కలిసి ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పెందుర్తి పోలీసులు నిరుద్యోగులను మోసగించిన వ్యక్తులను పట్టుకోవడానికి ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసారు. ఈ మేరకు మొత్తం 15 మంది టీమ్‌లో ఇప్పటి పై ఇద్దరిని పట్టుకున్నమని పెందుర్తి సి.ఐ ఎస్. సూర్యనారాయణ మీడియాకు వివరించారు.

## బ్రాండిక్స్‌లో గల కంపెనీలో మహిళా ఉద్యోగినిపై అత్యాచారం

**నిందితులను కఠినంగా శిక్షించాలని సిఐటియు దర్నా**



అచ్యుతాపురం: బ్రాండిక్స్ పరిశ్రమలో పనిచేస్తున్న మహిళలకు రక్షణ కరువైంది. తాము ఏమి చేసినా అడిగేవారు ఎవరున్నారు మా ఇష్టం అనుకుంటున్నారో ఏమో మహిళా ఉద్యోగినులపై లైంగిక వేదింపులకు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు. దైర్యం చేసి పోలీసులకు ఫిర్యాదు చేస్తేనే విషయం బయటకు వస్తుంది. కొంత మంది మహిళా ఉద్యోగినులు జరిగిన అన్యాయాలను, వేదింపులను, భాదలను బరించలేక ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.

వివరాల్లోకి వెల్తే......... బ్రాండిక్స్‌లో గల షోర్ టు షోర్ కంపెనీలో అనితా మెహ్రా (29) అనే మహిళ సీనియర్ ఎగ్జిక్యూటీవ్‌గా విధులు నిర్వహిస్తుంది. అదే పరిశ్రమలో జనరల్ మేనేజర్‌గా పని చేసున్న దిలిప్ పింటో తో పాటు సీనియర్ ఎగ్జిక్యూటీవ్ మళ్ళ స్యామ్ సుందర్, మరో సీనియర్ ఎగ్జిక్యూటీవ్ ఆర్.నరేష్, అసిస్టెంట్ మేనేజర్ ఆర్.ఆర్.నరసింహ రాజు, ఫైనాన్స్ ఎగ్జిక్యూటీవ్ వి.వాసుదేవ్, సూపర్‌వైజర్ లాలం సురేష్, వి.శంఖర్ తనపై కొంత కాలంగా కులం పేరుతో దూసిస్తూ, లైంగిక వేదింపులకు గురి చేస్తూ, అత్యాచారానికి పాల్పడినట్లు గత నెల 27న ఎస్పికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్పి రాహుల్ దేవ్ శర్మ ఎస్, ఎస్టి సెల్ వివేకానందకి సిఫార్సు చేసి ఈ కేసు విషయమై దర్యాప్తు చేయమని ఆదేషించారు. ఈ నేపధ్యంలో స్థానిక పోలీస్ ష్టేషన్‌కు వివేకానంద వచ్చి దర్యాప్తు చేపట్టారు. అనితా మెహ్రా ఇచ్చిన ఆరోపణ మేరకు విచారణ చేపట్టిన వివేకానంద దర్యాప్తుతో పోలీసులు దిలిప్ పింటో తో పాటు సీనియర్ ఎగ్జిక్యూటీవ్ మళ్ళ స్యామ్ సుందర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని మిగిలిన 5 గురు పరారీలో ఉన్నారని వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్ఐ డి.దీనబంధు తెలిపారు. ఇదిలా ఉండగా షోర్ టు షోర్ కంపెనీలో అనితా మెహ్రాపై లైంగిక వేదింపులు, అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక తాహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎమ్ నాయకులు రొంగలిరాము, కర్రి అప్పారావు, బుద్దా రంగారావు, పి.మాణిక్యం, కె.సోమునాయుడు, టి.రాములమ్మ తదితరులు దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రొంగలి రాము మాట్లాడుతూ బ్రాండిక్స్ కంపెనీలో నిత్యం మహిళా ఉద్యోగినులపై లైంగిక వేదింపులు ఎక్కువ అవుతున్నాయని ఆరోపించారు.

కొందరు మహిళలు బయటకు చెప్పుకోలేక లో లోపట కుమిలిపోతూ ఎంతో మనస్తాపానికి గురౌతున్నారని, ఇంటి దగ్గర ఆర్థిక పరిస్థితుల వలన కంపెనీకి రాక తప్పలేదని దీన్ని అలుసుగా తీసుకొని కొందరు పైస్థాయి ఉద్యోగులు వేదింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం రాత్రి వేళ డ్యూటీలు రద్దు చేయాలి, దీనిపై మహిళా కమీషన్ వేసి సమగ్ర దర్యాప్తుచేసి కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

ఈనెల 21 నుండి

# 18సెంటర్లలో ఎ.పి.టెట్ పరీక్షలు

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఈనెల 21వతేదీ నుండి జిల్లాలోని 18 సెంటర్లలో ఎపి టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్టు పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ బేస్‌డ్‌గా నిర్వహించే ఈ పరీక్షలు ఈ నెల 21తేదీ నుండి మార్చి 3వతేదీ వరకు రోజుకి రెండుపూట్ల నిర్వహించనున్నటఋ్లు ఆయన తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 2.30 గంటల నుండి 5 గంటల వరకు రెండు స్లేషన్‌లలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.

# శ్రీశ్రీ యల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల బ్రోచర్ విడుదల



విశాఖపట్నం: విశాఖపట్నం దేవాదాయ ధర్మదాయశాఖ యల్లమ్మ తోటలో వేంచేసియున్న శ్రీ యల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల బ్రోచర్‌ను దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ చేతుల మీదుగా సోమవారం విడుదల చేయడం జరిగింది. ఈ నెల 24 (శనివారం) వరకు తోలేళ్ళ మహోత్సవము, ఆదివారం జాతర మహోత్సవం జరుగును. కావున శ్రీ అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించ ప్రార్ధన.

ఈ కార్యక్రమంనకు కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధ రావు, ధర్మకర్తలు బి.ధనలక్ష్మి, బి.వరలక్ష్మి, ఎస్.వెంకట మహేశ్వర రావు, డి.శ్రీను, ఐ.అప్పలరాజు, యు.బాబ్జిరెడ్డి, పి.స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వాయుపుత్ర వ్యాయమ శాల వ్యవస్థాపకుడు

## యెడ్ల గురుమూర్తి మృతి



సింహాచలం : వాయుపుత్ర వ్యాయామశాల వ్యవస్థపకాధ్యక్షుడు యెడ్ల గురుమూర్తి అనారోగ్యం తో మృతి చెందారు వ్యాయాయం ,బాడీ బిల్డింగ్ పై మక్కువతో మరింతమందికి బాడీ బిల్డింగ్ చేరువ చేసే ఆలోచనతో 1984 లో వాయుపుత్రవ్యాయామశాలను స్థాపించి మంత్రి వర్యులు లేట్ గుడివాడ గురునాధరావు ,ఎంపీ హనుమంతురావు (క్రీడలు) లేట్ ద్రోణంరాజు సత్యన్నారాయణ పంచాయతీ ప్రెశిడెంట్ లేట్ శిరిపురపు అప్పారావు మరియు విశాఖ జిల్లా కలెక్టరు అనేక మంది పెద్దలను అతిథిలుగా ఆహ్వానించి అనేక పోటీలను నిర్వహించారు అంతేకాక పోటీలలో మిస్టర్ ఆంధ్ర, మిస్టర్ విశాఖ టైటిల్స్ గెలు పొందారు. ఆయన అంత్యక్రియలు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆయన అభిమానులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాశర్ల ప్రసాద్ ,కర్రి స్వామి పాల్గొన్నారు మరియు డైరెక్టరు మరియు వ్యయమసాలా సభ్యులు దాసరి కనకరాజు, టిడిపి నాయకుడు సతివాడ శంకరరావు ఇతరులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

చెరువు, గెడ్డ పోరంబోకులో గల

# అక్రమ కట్టడాలను తొలగించాలి



అచ్యుతాపురం: మండలలోని దుప్పితూరు రెవెన్యూ పరిధిలో గల సర్వే నెం. 495 చెరువు గెడ్డా పోరంబోకులో అనదికారంగా కట్టిన కట్టడాలను, భవనాలను, ఆక్రమనలను తొలగించాలని యలమంచిలి నియోజకవర్గం జనసేన పార్టీసేవా దళ్ కన్వినర్ శెట్టి చిరంజీవి సోమవారం స్థానిక తాహశీల్దార్‌కి ఫిర్యాదుచేసారు. గతంలో ఈ సర్వే నెంబర్లో గల భూమి బారీగా ఆక్రమనలకు గురైందని దీనిపై గతంలో నేను హైకోర్టులో పిటిషన్ వేసానన్నారు. అయితే ఇప్పటికీ కూడా బారీగా అక్రమ కట్టడాలు నిర్మించారని, బారీ మొత్తంలో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. మా గ్రామ ప్రజలకు ఒక సెంటు భూమి కూడా ఇవ్వకుండా అన్యక్రాంతం అవుతున్నాయని కావున మా గ్రామంలోని ఇళ్ళులేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇప్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో మాడెం సూరి అప్పారావు ఉన్నారు.

# ప్రజావాణిలో సమస్యల తక్షణ పరిష్కారం



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో సూర్యారావు

నర్సీపట్నం : ప్రజావాణి దరఖాస్తులు తక్షణమే పరిష్కరిస్తామని నర్సీపట్నం ఆర్డీవో కొరాడ సూర్యారావు అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా భూసంబంధిత సమస్యలు, ఆస్తి, స్థల సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. ఇంటి నిర్మాణాలకు స్థలం ఇవ్వాలని, పింఛన్లు ఇవ్వాలని వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఒ ప్రకాశరావు పాల్గొన్నారు.

# మమతను పంచేది మాతృభాష

## పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజశిఖామణి

విజయనగరం: మమతను పంచేది మాతృభాష అని పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజశిఖామణి అన్నారు. ఎలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105, తెలుగునాడు డెవలప్‌మెంట్ ఫోరమ్, వనితక్లబ్‌ల ఆధ్వర్యంలో పోలీస్ శిక్షణా కళాశాలలో ఏర్పాటు చేసిన తెలుగు భాషా సేవాపురస్కార ప్రదానోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మాతృ భాష తెలుగు, మాతృమూర్తి(అమ్మ)తో సమానమని, అమ్మచేతి గోరుముద్ద కన్నా గొప్పదని. తేనెకన్నా, జున్నుకన్నా మధురమైనదని తెలుగు మాట, వెలుగు బాట, తేనె ఊట అని అన్నారు. సమావేశంలో భాగంగా రాజశిఖామణి మరియు ఎలయన్స్‌క్లబ్ వైస్‌గవర్నర్ సముద్రాల గురుప్రసాద్‌లు ఆంధ్ర తెలంగాణా రాష్టాల నుండి ఎంపిక చేసిన 30 మంది కవులకు, పండితులకు పురస్కారాలను ప్రదానం చేశారు. విజయనగరం జిల్లా నుండి డాక్టర్ స్వప్నహైందవి, చివుకుల శ్రీలక్ష్మి, డాక్టర్ ఎ.ఈశ్వరమ్మ,డాక్టర్ బి.విజయభారతి, చెల్లపిళ్ల శ్యామల, సాలూరు సంతోషి, మానాప్రగడ సాహితి, పంతుల జోగారావు, శ్రీకాకుళం నుండి డాక్టర్ మురళీమోహన్, డాక్టర్ భమిడిపాటి గౌరీశంకర్, డాక్టర్ దార్లపూడి శివరామకృష్ణ, విశాఖపట్నం నుండి డాక్టర్ దేవులపల్లి పద్మజ, శ్రీమణి, డాక్టర్ ఆర్.కుసుమకుమారి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిటిసి డిఎస్పీ ప్రవీణ్‌కుమార్, తల్లిక్లబ్ అధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ, గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎ శ్రీనివాసరావు, తెలుగునాడు డెవలప్‌మెంట్ ఫోరమ్ అధ్యక్షురాలు కె విమలారాణి, ఎలయన్స్ వనితాక్లబ్ అధ్యక్షురాలు సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం మెట్టలో

# చంద్రన్న ముందడుగు




ర్యాలీ చేస్తున్న టీడీపీ నాయకులు

నాతవరం : జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు నేతల విజయ్‌కుమార్ అధ్యక్షతన సోమవారం నాతవరం మండలం మాసయ్యపేట, గన్నవరం మెట్ట గ్రామాల్లో చంద్రన్న ముందడుగు కార్యక్రమం జరిగింది. ముందుగా దళిత వాడల్లో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు దళితుల అభివృద్ధి చేసేందుకు ఈ పథకం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్య నారాయణ, టీడీపీ పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి ఈరుడి గంగ రాజు, కార్యకర్తలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కోసం

# వైకాపా అర్ధనగ్న ప్రదర్శన

భీమునిపట్నం : తగరపువలస రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వైకాపా ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిలి పట్టణ వైకాపా అధ్యక్షుడు అక్కరమాని వెంకటరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజి అంటూ ప్రజలను మోసగించి గెలిచినట్లు తెలిపారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం కేంద్ర ప్రభుత్వం తో గొడవ పెట్టుకున్నట్లు డ్రామా ఆడుతుండడమే కాకుండా వైకాపా పార్టీ నాయకుడు డ్రామాలు ఆడుతున్నట్లు చెప్పడం చాలా విడ్డూరంగా ఉందనీ అన్నారు. ముందుగా స్థానిక జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ కూడలి నుంచి జాతీయ రహదారి వైఎస్సార్ కూడలి వరకు అర్ధనగ్న ప్రదర్శన చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జి. వెంకటరెడ్డి, జి.వి రమణ,గుడివాడ అప్పలరాజు, బి.కిరణ్ రెడ్డి, స్టూడెంట్ యూనియన్ నాయుకుడు కె.ప్రభాకర నాయుడు, జి.,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హోమియో వైద్య శిబిరం



భీమునిపట్నం : కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యంలో స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్డు వద్ద నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరం కు 150 మంది కి పరిక్షలు నిర్వహించన్నట్లు కలిగొట్ల స్నిద్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి చెప్పారు. కార్యక్రమంలో ఈ శిభిరం లో హోమియో వైద్యలు మోహన్ రావు,ప్రసాదరావు,పవన్ సుమారు 150 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించి మందులు పంపిణి చేశారు. ఇందులో పౌండేషన్ డైరెక్టరులు కె.ఎస్.ఎన్ మూర్తి. కలిగొట్ల శ్రీనివాసరావు, కలిగొట్ల.బానోజిరావు, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి : కశింకోట మంఢలంలో తాళ్లపాలెం పంచాయితీ ఆవరణలో సోమవారం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రారభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్టీఆర్ ఆసుపత్రికి రోజుకి ఓపి సుమారు 200 అయ్యేదని, చంద్రబాబునాయుడు అసుపత్రి అభివృద్ధి చేసిన తరువాత సుమారు 15 వందల మంది ఆసుపత్రిని రోగులు వినియోగించుకుంటున్నారని, త్వరలో మరో వంద పడకల భవనాన్ని నిర్మిస్తామన్నారు. డాక్టర్ నర్సింగరావు ఆపరేషన్‌లో మంచి అనుభవం ఉందని ఆయనతో నేత్రరోగులకు ఆపరేషన్లు చేయిసున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆర్థిక సహాయంతో మూగవారికి సుమారు 16 మందికి మాట్లాడే విదంగా ఆపరేషన్లకు సర్జరీ చేయించారని ఇంకా ఎవరైనా ఉంటే తనకు తెలియజేయాలన్నారు. సుమారు 250 మంది నేత్ర రోగులు పరీక్షలు చేయించుకోవడానికి వచ్చారు. సుమారు 50 మందికి ఆపరేషన్‌కు ఎంపిక చేసి వీరికి బీపీ, సుగర్ పరీక్షలు చేసి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో అపరేషన్లు చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలసాల కుమార్‌రాజా, కాండ్రేగుల సతీష్, పంచదార్ల సూరిబాబు, వైస్ ఎంపిపీ చిరికి సన్యాశినాయుడు, అందే రమణ, కిత్తంశెట్టి ఈశ్వరరావు, ఆడారి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# నగదు రహిత వైద్యం

విజయనగరం: ఆపిల్‌డెంటల్ స్పెషాలిటీ (అడ్వాన్స్‌డ్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్‌లో నేటి నుంచి రాష్ట్రప్రభుత్వ ఉద్యోగస్థులకు, పింఛనుదారులకు వారి కుటుంబసభ్యులకు, జర్నలిస్ట్ హెల్త్ కార్డు కలిగి వున్నవారికీ నగదు రహిత వైద్యం అందిస్తామని ఎన్టీఆర్‌వైద్యసేవ ప్రభంధకులు డాక్టర్ కె.పి.సి.ఎ. అజయ్ సాయిరాం తెలిపారు. అంతర్జాతీయ నాణ్యతాప్రమాణాలతో గత 8 ఏళ్ళుగా సేవలు అందిస్తున్న ఈ క్లినిక్‌లో సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ మేరకు డాక్టర్ జలగం కళ్యాణ చక్రవర్తి, ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా మేనేజర్ డి.రమేష్‌బాబు ,డాక్టర్‌మాధురి తదితరులు ఈ సేవలు అందించనున్నారు.

యస్వీ రాఘవేంద్రరావుకు

# జీవితకాలసాఫల్య పురస్కారం

విజయనగరం : ప్రముఖ సాహితీవేత్త, పద్యకవితిలక, సరస కవి, గురుశ్రేష్ఠ,సహృదయ కవిచక్రవర్తిగా పేరుగాంచిన రాజమహేంద్రవరంకు చెందిన యస్వీ రాఘవేంద్రరావుకు తెలుగు సాహిత్యం కోసం కృషిచేస్తున్నందులకు ఎలయన్స్‌క్లబ్ జీవితకాలసాఫల్య పురస్కారం ప్రదానం చేసింది. ఆదివారం ఉదయం తెలుగుభాష పరిరక్షణకోసం ఎలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్‌శిక్షణా కళాశాలలో ప్రిన్సిపల్ కె రాజశిఖామణి, క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ చేతుల మీదుగా రాఘవేంద్రరావు పురస్కారాన్ని అందుకున్నారు. గతంలో ఈ పురస్కారాన్ని దూరదర్శన్ మాజీ డైరక్టర్ ఓలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీవేత్త ద్వా.నా.శాస్త్రి, గిడుగు రామమూర్తి మనుమరాలు స్నేహలత అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్, ముఖ్యమంత్రి వంటి పెద్దల చేతులమీదుగా పలు పురస్కారాలను అందుకున్న రాఘవేంద్రరావు రాజమహేంద్రవరంలోని శ్రీ కందుకూరి వీరేశలింగం ఆస్తిక కళాశాలలో రీడర్‌గా పనిచేసి ఉద్యోగవిరమణ గావించారు.ప్రస్తుతం ఆంధ్రపద్య కవితాసదస్సు తూర్పుగోదావరి జిల్లా శాఖకు అధ్యక్షునిగాను, నన్నయ సాహిత్యపీఠానికి ఉపాధ్యక్షునిగా సేవలందిస్తున్నారు.

# నేడు సబ్బవరం దుర్గాలమ్మ తీర్ధ మహోత్సవం

సబ్బవరం: మండల కేంద్రంలోని మేజర్ పంచాయితీలోని 5 గ్రామాల ప్రజల ఆరాధ్య దైవము అయిన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి దుర్గాలమ్మ తల్లి తీర్ధం మంగళవారం నిర్వహిస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 4గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కావున అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

26న కుసర్లపూడిలో

# కబడ్డీ, వాలీబాల్ పోటీలు

రోలుగుంట: కుసర్లపూడి గ్రామంలో ఈ నెల 26 నుంచి వచ్చే ఈ నెల 2 వరకూ గ్రామంలో శ్రీదేవీ పెద్దింటమ్మ తల్లి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవంలో భాగంగా ఆఖరి రోజైన వచ్చే నెల 2న గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు, వాలీబాల్ పోటీలు నిర్వహిచనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండి సింహాద్రి తెలిపారు. ఈ పోటీల్లో పాల్గనదలచిన నంబర్లలో 9866133022, 9949764863 నంబర్లలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.

## నాలాయిర దివ్యప్రభంధపారాయణం ప్రారంభం

విజయనగరం: తిరుమల తిరుపతి దేవస్థానం(తిరుపతి) ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో రింగ్‌రోడ్ వద్ద ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నాలాయిర దివ్యప్రభంధ ారాయణ మహోత్సవాలు ప్రారంభమయా&్యయి. రెండురోజులు జరుగు ఈ కార్యక్రమం వేదగోష్టితో, నాలాయిర దివ్య ప్రభంధపేవాకాలం, భగవత్ విజ్ఞాపన జరిగాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి వేదపండితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నమాచార్య ప్రాజక్ట్ ఆధ్వర్యంలో సంకీర్తనామృతం, భగవద్రామానుజాచార్య సహస్రబ్ధి సందర్భంగా తిరువీధి ఉత్సవం మాడవీధుల్లో కనువిందుగా జరిగింది. వికాశ తరంగణి భక్తులు, ప్రతినిధులు పాల్గొన్నారు. డాక్టర్ కె.వి.జానకమ్మ రామానుజ విజయనం ప్రవచనం జరిగింది. శ్రీనివాస సేవా సంఘం భక్తులు తగిన సౌకర్యాలు కల్పించారు.

### 21న గర్నికం బాలచెంచమ్మ తల్లి తీర్ధం

రావికమతం : గర్నికంలోని బాల చెంచమ్మ తీర్ధం ఈ నెల 21వ తేదీన జరగనుంది. ఈ మేరకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏస వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

**In the Honourable Court of the Additional Family Court at Visakhapatnam.**
**FCOP 81/2016**

**Between:**
**Uppada Ratnam ...Petitioner**
**And:**
**Uppada Govinda Raju ...Respondent**

**NOTICE**

**To**
**Uppada Govinda Raju, S/o. Satyanarayana, Hindu, 55yrs, C/o.D.Sanyasi Raju, Shivalayam Street, R.R.Venkatapuram, Visakhapatnam-29.**

Please take notice that the above named petitioner has instituted the above case against you and the same stands posted to **05-03-2018** for your appearance, on that day at **10.30AM** you should appear before the said Hon'ble court either in person, or through an Advocate, without fail, else the matter will be determined in your absence, exparte.

**Y.Vasantha Kumari**
**Pakala Ashok Kumar**
**Advocates,**
**Visakhapatnam.**
**Cell No:9618960346**

# ప్రయోగవాది పట్టాభి గ్రంధ ఆవిష్కరణ



యానాం : ప్రముఖ సాహితీ వేత్త బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రయోగవాది తిక్కవరపు పట్టాభి రామయ్య గ్రంధాన్ని యానాం పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు ఆవిష్కరించారు. సోమవారం ఉదయం స్థానిక ఎస్ఆర్‌కె ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగం అధ్వర్యంలో కవిసంధ్యా నిర్వహణలో పట్టాభి శత జయంతి ఉత్సవ కార్యక్రమంలో ప్రముఖ కవి కవిసంధ్యా అధ్యక్షుడు డాక్టర్ కర్రి సంజీవరావు (శిఖామణి) రచించిన ప్రయోగవాది పట్టాబి గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పరిపాలనాధికారి మాట్లాడుతూ కవులు సమాజాభివృద్ధికిచేసే రచనలను ఆదర్శంగా తీసుకొని వాటిద్వారా మార్పుకు నాంది పలకాలన్నారు. కనమరుగువుతున్న సమాజ సంప్రదాయలను నేటి తరానికి అందించాలని కుతూహలం కవులో ఉందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం కవులు పరితపిస్తున్నారన్నారు. ప్రముఖల యొక్క జీవిత చరిత్రలను భవిష్యత్ తరాలకు అందించాలన్న లక్ష్యంతో చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అతిధి విశాఖ పట్నం ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఎ. నరసింహ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్, జయరాజ్ డానియల్, దాట్ల దేవదాన రాజు, డాక్టర్ పి. భాస్కరరెడ్డి, మధునాపంతుల సత్యనారాయణ మూర్తి, బి. బాబా, ప్రముఖ కవి అదృష్ట దీపిక్, జోత్స్యల కృష్ణబాబు, డాక్టర్ ఆర్. సీతారాం, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వి. వి. లక్ష్మీ దేవి, సినీవిశ్లేషకులు వంశీకృష్ణ, ఎం. వీరనాగ ప్రసాద్, సిహెచ్. కృష్ణవేణి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# హోల్‌సేల్ పండ్ల మార్కెట్‌కు కొత్త శోభ

## పూర్తిగా ఆధునీకరిస్తాం

### - ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : విశాఖ దక్షిణం, 26వ వార్డు, పాతబస్టాండ్ ప్రాంతంలోని జీవిఎంసీ హోల్‌సేల్ పండ్ల మార్కెట్‌కు కొత్తశోభను తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రకటించారు. అధికారులతో కలిసి ఆయన ఈ రోజు మార్కెట్లో పర్యటించారు. వ్యాపారస్తులతో కలిసి మార్కెట్ అభివృద్ధిపై సమీక్షించారు. మార్కెట్‌ను నాలుగు నెలల్లో పూర్తిగా ఆధునీకరించడానికి ప్రణాళిక సిద్ధంచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రక్షణగోడతోపాటూ లారీలు రాకపోకలకు వీలుగాఉండే మోడ్రన్ గేట్లను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పచ్చదనంతోపాటు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చా రామరెడ్డి, నాయన రాజారెడ్డి, మున్నం బాలాజీ, చిన రెహమాన్, చింతకాయల వాసు, కె. రాంబాబు, శంకరరావు, కళ్యాణ్, సింహాద్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఆంద్రాకు జరిగిన అన్యాయంపై స్పష్టమైన హామీలు ఇవ్వాలి

అమలాపురం : కేంద్రం బడ్జెట్‌లో ఆంద్రాకు జరిగిన అన్యాయానికి నిరసనగా రాధమ్మ అభిమానులు ఎస్.కె.లాల్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. స్థానిక విత్తనాలవారి గట్టులో జరిగిన ఈ కార్యక్రమంలో అత్యధికంగా మహిళలు పాల్గొని ఆంద్రకు అన్యాయం జరిగితే సహించబోమని రాధమ్మ అభిమాని ఎస్.కె.లాల్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్.కె.లాల్ మాట్లాడుతూ ఆంద్రాకు రైల్వే జోన్ వస్తే రాష్ట్రానికి, నిరుద్యోగులకు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. జై ఆంధ్ర...జైజై ఆంద్రా అంటూ నినాదాలతో పరిసర ప్రాంతాలు మ్రారుమోగాయి.

ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస్, కుంచే సుజాత, కె.సుమలత. ఎస్.కె.షకీల్, యండి హీరా, కిలారి వర ప్రసాద్, ఎన్.రత్న, ఆర్ హేమ, కొవ్వెల శ్యామ్ గౌడ్, పి. మంగ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్‌గా రత్నప్రభ

యానాం : నియోజకవర్గంలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు జి. రత్నప్రభ ఎంపికయ్యారని ఎన్ఎస్ఎస్ రిజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణసుధాకర్ తెలిపారు. పుదుచ్చేరి ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో ఎనిమిదిమంది ఉత్తమ పిఒలను 23 మంది ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లను ఎంపికచేశారన్నారు. ఈ సంధ్భంగా పుదుచ్చేరిలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి కమల్ కన్నన్ ఉత్తమ్మ పిఒ పురస్కారాన్ని రత్న ప్రభకు అందచేశారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎన్ఎస్ఎస్ స్టేట్ కోఆర్డినేటర్ కొలందా సామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి మిశ్రమ స్పందన

ఆలమూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మిశ్రమ స్పందన ఏర్పడింది. ఈ కార్యక్రమంలో మూడే అర్జీలు అందాయి. అందులో చెముడులంక నుండి వికలాంగ ఋణం కొరకు -1, మడికి గ్రామం నుండి ఆక్రమణలపై -1, జొన్నాడ నుండి చంద్రన్న భీమా కోరుతూ-1 అర్జీ అందినట్లు అధికార వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.పద్మావతి, ఎంపిడిఓ నాతిబుజ్జి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఏఓ కె.వి.ఎన్. రమేష్‌కుమార్, హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఏ.ఈ ఎమ్.పోశమ్మ, ఏపిఓ ఎ.వి.రామారావు, వెలుగు ఎ.పి.ఎమ్. ఎన్.సాంబశివరావు, పలుశాఖల క్రింద స్థాయి ఉద్యోగులు, మండల పరిధి పంచాయితీ కార్యదర్శులందరూ పాల్గొన్నారు.

## లారీ ఢీకొన్న సంఘటనలో విద్యార్థి మృతి




రావులపాలెం : స్థానిక అమలాపురం రోడ్‌లో బాలి కోన్నత పాఠశాల వద్ద మోటార్ సైకిల్‌ను లారీ ఢీకొన్న సంఘటనలో ఒక విద్యార్థి మృతి చెందినట్లు ఎస్సై సి.హెచ్ విద్యాసాగర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన నడింపల్లి శివ శ్రీహరి రాజా ఫణీంద్ర వర్మ (20) తన మిత్రుడు భూపతిరాజు మనోజ్‌తో కలసి సోమవారం హీరోహోండా ప్యాషన్ మోటార్ సైకిల్‌పై కొత్తపేట వైపు వెళ్తుండగా రావులపాలెం వైపు వస్తున్న ఎపి05 టివి 8788 నెంబరు గల టిప్పరు లారీ అతివేగంగా మోటారు సైకిల్‌ను ఢీకొట్టడంతో ఫణీంద్ర వర్మ అక్కడికక్కడే మృతి చెందగా, భూపతి రాజు మనోజ్‌కి తీవ్ర గాయాలయ్యాయని, మనోజ్‌ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాజా ఫణీంద్ర వర్మ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి..

స్థానిక శ్రీ సంహిత కళాశాలలో బి.కాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న రాజా ఫణీంద్ర వర్మ సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వార్త విన్న కళాశాల యాజమాన్యం, తోటి విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కళాశాల చైర్మన్ ఎ.దినేష్‌బాబు, ఎ.ఓ డి.రాజ్‌కుమార్ రాజు, ప్రిన్సిపాల్ కె.వెంటేష్, అధ్యాపక సిబ్బంది మనోజ్ ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి ఓదార్పు చేకూరాలని మౌనం పాటించారు.

## దాన శీలుడు బొబ్బా సత్యనారాయణ మృతి - శోక సంద్రంలో ఆలమూరు మండలం



ఆలమూరు : మండల కేంద్రం, ఆలమూరుకు చెందిన బొబ్బా సత్యనారాయణ (దత్తుడు, 81 సం॥లు) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం రావులపాలెంలో ఆయన స్వగృహమునందు మృతి చెందారు. గొప్ప దానకర్ణుడిగా కీర్తికెక్కిన ఈయన జన్మభూమి ఆలమూరు గ్రామంలో, అలాగే జొన్నాడ దత్తుడిగా రెండు గ్రామాలకు పార్టీలకు అతీతంగా అనేక అభివృద్ధి పనులు చేసి రెండు గ్రామాల ప్రజల మన్ననలు పొందారు. ఈయన భార్య ప్రముఖ వైద్యురాలు డా॥ బొబ్బాజయశ్రీ. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్దకుమార్తె మృతిచెందగా చిన్న కుమార్తె రావులపాలెంలో శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్‌లో డాక్టరుగా వైద్యం చేస్తున్నారు. ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి పలువురు ప్రజాప్రతినిధులు, అభిమానులు, అధికారులు, ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు.

# కరికాలభక్త సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావం



అమలాపురం : తూర్పు గోదావరి జిల్లా కరికాలభక్త సంక్షేమ సేవ సంఘం ఆవిర్భావం స్థానిక విద్యుత్తునగర్‌లో అట్టహాసంగా జరిగింది. చేనేత కులలో ఒకరైన కారికలాభక్తులు జిల్లాలో చాలామంది ఉన్నపటికీ జిల్లా సంఘం లేకపోవడం వలన ప్రభుత్వ పరంగా కొన్ని రాయతీలు ఈ కులస్థులు కోల్పోతున్నారు. ఈ మధ్యకాలంలో ఏర్పడిన రాష్ట్ర కరికాలభక్త సంక్షేమ సేవ సంఘంలోని నాయకుల సూచన మేరకు జిల్లా సంఘం ఏర్పాటు జరిగింది. కోనసీమ కారికాలభక్తుల సంక్షేమ సేవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలలనుంచి అధిక సంఖ్యలో వచ్చిన కారికాలభక్తులు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియ వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జరుగగా, రాష్ట్ర కన్వీనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్, శ్రీకాకుళం వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ నిమ్మన దాసు ఎన్నికల పరిశీలకులుగా కార్యక్రమాన్ని నడిపించి జిల్లా కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

జిల్లా గౌరవ అధ్యక్ష, సలహాదారులుగా పాలాటి బాలయోగి, పాలాడి వెంకటేశ్వరావు ఎన్నిక కాగా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులుగా దేవపాటి వెంకటేశ్వ రావు, పాలాటి వీర నాగేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గాడి నూకరాజు, సహాయ కార్యదర్సులుగా జలదాని సత్యశివ, భుమాడి గణపతిరావు, పీత వీర వెంకట శ్రీనివాసరావు, కోశాధికారిగా సోరపల్లి పుల్లపురావు, ప్రచార కార్యదర్సులుగా కరెళ్ళ వర్రపసాద్, గాడి వీరాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వీరితోపాటు 40 మంది జిల్లా కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసారు.

## సత్యదేవున్ని దర్శించిన కస్టమ్స్ డీజీ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని కస్టమ్స్ డీజీ (సౌత్ జోన్ ) నాగేంద్ర కుమార్ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేదపండితులు వేద ఆశీస్సులు అందించిన తరువాత స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## మతాల మధ్యన శాంతి, ఐక్యత ద్వారానే మానవాళికి రక్షణ




విశాఖపట్నం : ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 8వ ప్రపంచ శాంతి సమావేశాలు విజయవంతగా జరిగాయి. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియా రిజినల్ డెరెక్టర్ మరియు ఆర్చ బిషప్ విజయరామరాజు ఆధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అంతర్జాతీయ మత బోధకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవహక్కుల పరిరక్షణ, మతాలమధ్య ఐక్యత శాంతి ద్వారానే దేశ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ సమావేశంలో మత పెద్దలతోపాటు బిషప్ ఎం.ఎ. పాల్, బిషప్ సుకుమార్, బిషప్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'సేవాతత్పరతకు' నిదర్శనం 'తమ్మారావు'

### - ఎంపీ నరసింహం

### వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ప్రారంభం



కాకినాడ/ ప్రత్తిపాడు : సేవాతత్పరతకు.. .నీతి. ..నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం వరుపుల తమ్మారావని కాకినాడ పార్లమెంటు సభ్యుడు తోట నరసింహం పేర్కొన్నారు. ప్రత్తిపాడులో వరుపుల రాజా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుబ్బారావు అధ్యక్షతన తమ్మారావు ఫౌండేషన్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపి మట్లాడుతూ తన తండ్రి తమ్మారావు లక్ష్యసాధనకై తనయుడు డీసీసీబి ఛైర్మన్ రాజా (విటిఎఫ్)ఏర్పాటు చేసి తమ్మారావు ఆశయాలను.. లక్ష్యాలను చిరస్మరణీయంగా పదిలపరచడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వరుపుల తమ్మారావు కమ్యూనిస్టు భావాలు కలిగి నిజాయితీగా జీవించాడన్నారు. విద్యా,వైద్యం యువతకు ఉపాధి,దివ్యాంగుల సంక్షేమం,మహిథాసాధికారత వంటి అంశాలతో ఈ ఫౌండేషన్ ద్వారా సేవలందించడం జిల్లాకే ఆదర్శనీయమన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తండ్రి పేరిట విటిఎఫ్ స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేయడం సాహసోపేతమైన చర్యఅన్నారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ 1967 నుంచి ఇప్పటి వరకూ 6 దశాబ్దాలుగా వరుపుల కుటుంబం ప్రజాసేవకు అంకితమయ్యిందన్నారు. తెదేపా నియోజకవర్గ బాద్యుడు యనమల కృష్ణుడు, కాకినాడ నగరం మేయర్ సుంకర పావని, తదితరులు ప్రసంగించారు. ముందుగా ఎంపీ నరసింహం, జిల్లాపరిషత్ ఛైర్మన్ జ్యోతుల నవీన్, ఎమ్మెల్యేలు, పర్వత రాజబాబు తదితరులు తమ్మారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన వరుపుల డాక్యుమెంటరీ విశేషంగా ఆకట్టుకుంది. సమావేశంలో విశాఖ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ తోట నగేష్,డీసీసీబీ ఉపాధ్యక్షుడు జనార్ధనరావు, సుంకర తిరుమల కుమార్,ఎంపీపీలు బత్తుల లోవకుమారి, ఇటంశెట్టి బాస్కరబాబు, జెడ్పీటీసీలు జ్యోతుల పెదబాబు, చెన్నాడ సత్తిబాబు, ఉల్లి వీరభద్ర రావు, పర్వత సురేష్,పైలా గోపి,యాళ్ళ జగదీష్ సర్పంచ్ విశ్వేశ్వరరావు,బత్తుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# కోరంగిలో జీవ వైవిధ్య కేంద్రం ప్రారంభం



తాళ్లరేవు : కోరంగి ఫారెస్టు అతిధిగృహ సముదాయంలో అటవీశాఖ, యుఎన్‌డిపి సంయుక్తంగా ఏర్పాటుచేసిన జీవ వైవిధ్య కేంద్రాన్ని రాష్ట్ర అటవీశాఖ మంత్రి సిద్ధా రాఘవరావు ముఖ్యఅతిధిగా విచ్చేశి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల సంరక్షణకు ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి పర్యాటక ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నారన్నారు. దేశంలోనే అతి పెద్ద మడ అడవులు ఉన్న కోరంగి అభయఅరణ్యాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. పర్యాటకులకు మడ అడవులలో ఉన్న జీవ వైవిద్యాన్ని తెలియజేయడానికి రూ. 70 లక్షలతో నిర్మించిన మ్యూజియం భవనాన్ని ఈ కేంద్రంలో ఏర్పాటుచేశామన్నారు. 550 రకాల సముద్రచేపలు, పాములు, పీతలు, వంటి జీవ జాతులను సందర్శనార్థం ఉంచామన్నారు. పర్యాటకులకు విజ్ఞానదాయకంగా ఉండే జీవ వైవిద్య కేంద్రాన్ని అందరూ సందర్శించాలని గ్రంధాలయాన్ని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ప్రారంభించారు. సమావేశపు మందిరాన్ని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుభ్రమణ్యం ప్రారంభించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం అవసరమన్నారు. అనంతరం ఇడిసి సంఘ మహిళలు తయారుచేసిన వివిధ రకాల వస్తువులను వారు తిలకించారు. తాబేళ్ళ సంరక్షణకోసం పాటుపడే 10 మంది సహాయకులకు సైకిళ్ళు అందచేసారు. ఫారెస్టు అతిధిగృహ ప్రాంగణంలో మంత్రి మొక్కలు నాటారు. అడవి ప్రాంతంలో అభివృద్ధి పనులపై దర్యాప్తుచేయాలని కోరుతూ నీటి సంఘ అధ్యక్షుడు కె. జయం నారాయణ మంత్రికి వినతిపత్రం అందచేశారు. కోరంగి అభయారణ్యంలో స్థానిక చమురు సంస్థలు పైపులైను వేయడంతో మడ అడవులు నాశనం అవుతున్నాయని టిడిపి నాయకుడు ఎస్. ధర్మారావు మంత్రికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ జెఎస్ఎన్ మూర్తి, డిఎఫ్‌ఒలు నందనీ సలారియా, అనంతసంకర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వివి ప్రసాద్, సర్పంచ్ డి. రాణి, తాళ్లరేవు మార్కెట్ చైర్మన్ మందాల గంగ సూర్యనారాయణ, ఎన్. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

*మంత్రి ఎదుట ప్రోటోకాల్ విస్మరించారని నిరసన*

కోరంగిలోని జీవ వైవిద్య కేంద్రం ప్రారభం తొలుత ముమ్మడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అనుచరులు రాష్ట్ర అటవీశాఖ మంత్రి సిద్దా రఘువరావు ఎదుట ప్రోటాకాల్ విస్మరించారంటూ నిరసన తెలియజేస్తూ ఆందోళనకు దిగారు. ఆహ్వాన పత్రంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, అమలాపురం ఎంపి పి. రవీంద్రబాబు పేర్లు వేయకపోవడంతో టిడిపి కార్యకర్తలు ఫారెస్టు అతిధిగృహం ఎదుట నిరసన తెలిపారు. మంత్రికి స్వాగతం పలికేందుకు వచ్చిన ఎమ్మెల్యేదాట్లను కార్యకర్తలు అడ్డుకున్నారు. అవమానించిన అటవీశాఖ కార్యక్రమానికి వెళ్ళకూడదని అడ్డగించారు. టిడిపి కార్యకర్తలతో మాట్లాడానికి వచ్చిన డిఎఫ్ఒ నందనీ సలారియాతో కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు.

దీంతో డిఎఫ్ఒ అసహనంతో వెళ్ళిపోవడంతో కార్యకర్తలు ఒక్కసారిగా అక్కడ ఏర్పాటుచేసిన స్వాగత ఫ్లెక్సీలను లాగివేశారు. ఈ నేపథ్యంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం దృష్టికి ఎమ్మెల్యేతో పాటు కార్యకర్తలు తీసుకెళ్ళారు. మంత్రి కాన్వాయ్ రావడంతో కార్యకర్తలు అడ్డగించి జరిగిన అవమానాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. మంత్రి ఆహ్వాన పత్రాన్ని పరిశీలించి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్యేతో చర్చించారు. అటవీ శాఖ అదికారులపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పడంతో కార్యకర్తలు శాంతించారు.

# చిత్రభాను

## తొలిసారి ఈ విషయం చెబుతున్నా!




**తనదైన శైలిలో ప్రేక్షకులకు నవ్వులు పంచిన మరో హాస్య కుసుమం నేలరాలిపోయింది. సినిమాల నుంచి సీరియళ్ల వరకూ చక్కని టైమింగ్‌తో పాటు క్లీన్ కామెడీ అందించి కితకితలు పెట్టిన గుండు హనుమంతరావు ఇకలేరు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తెల్లవారుజామున కన్నుమూశారు. గతేడాది డిసెంబరులో ప్రముఖ నటుడు అలీ వ్యాఖ్యాతగా వ్యవహరించిన షో వేదికగా తొలిసారి తన ఆరోగ్య సమస్యను బయటకు చెప్పారు గుండు హనుమంతరావు. ఆయన ఆరోగ్య సమస్యను తెలుసుకున్న అగ్ర కథానాయకుడు చిరంజీవి రూ.2లక్షలు ఆర్థికసాయం చేయగా, తెలంగాణ ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేసింది. అయినా, విధి ఆయన్ని ప్రేక్షక లోకానికి దూరం చేసింది. చివరిసారిగా అలీ కార్యక్రమంలో ఆయన పంచుకున్న విషయాలు మీకోసం..**

**తొలిసారి జంధ్యాల స్కూలుకు మీరు ఎప్పుడు వెళ్లారు?**

గుండు హనుమంతరావు: 1985లో మద్రాసులో 'ఇదేమిటి' అనే ఒక నాటకం వేశా. ముఖ్య అతిథులుగా జంధ్యాల గారు, సాక్షి రంగారావుగారు వచ్చారు. నాటకం అయిపోయిన తర్వాత జంధ్యాలగారు లోపలకు వచ్చి 'బాగా చేశావ్' అని షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు. కచ్చితంగా నీకు సినిమాలో అవకాశం ఇస్తానని హామీ ఇచ్చారు. రెండేళ్ల తర్వాత బ్రహ్మానందానికీ నాకూ 'సత్యాగ్రహం' అనే సినిమాలో అవకాశం ఇచ్చారు. అయితే అది విడుదల కాలేదు. 'అహనా పెళ్లంట' వచ్చింది. అందులో బ్రహ్మానందానికి మంచి వేషం ఇచ్చారు. చివరిలో పెళ్లికొడుకు తండ్రి పాత్రకు నాకు అవకాశం ఇచ్చారు. పాత్ర నిడివి తక్కువ్కెనా అదుతేమైన రెస్పాన్స్ వచ్చింది. 'కళ్లు' సినిమాలో కూడా నాకు మంచి పాత్ర దక్కింది. అన్నం పెడతానని చెప్పి మోసం చేసే క్యారెక్టర్. ఎం.వి.రఘు చేయించారు. ఆ రెండు సినిమాల తర్వాత జంధ్యాలగారి దగ్గర 'వివాహ భోజనంబు' సహా పలు హిట్ సినిమాల్లో నటించా.

**ఎన్ని సినిమాల్లో నటించారు?**

గుండు: సుమారు 150 నుంచి 200 సినిమాలు చేశా. సినిమాల లిస్ట్ కూడా ఎక్కడా రాసిలేదు. అందుకే నేనెప్పుడూ ఇండస్ట్రీలో 'రాసుకు పూసుకు తిరగలేదు' అంటుంటా.(నవ్వులు)

**ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ ఏంటి?**

గుండు: విజయవాడలో మాది చాక్లెట్లు, బిస్కెట్ల బిజినెస్. హోల్‌సేల్‌గా అమ్మేవాళ్లం. 1971లో నేను పదో తరగతి ఫెయిల్ అయి, 23ఏళ్ల పాటు షాపులో కూర్చున్నా. ఆ తర్వాత క ృషా?రెడ్డిగారు పిలిచి సినిమాల్లో అవకాశం ఇచ్చారు. అలా 'కొబ్బరి బొండాం', 'రాజేంద్రుడు గజేంద్రుడు', 'మాయలోడు', 'యమలీల', 'ఘటోత్కచుడు', 'గన్‌షాట్', 'ఆహ్వానం' ఇలా వరుస సినిమాలు చేశా.

**ఇటీవల సినిమాల నుంచి విరామం తీసుకోవడానికి కారణం?**

గుండు: నా వయస్సు 61. ఇటీవలే బైపాస్ సర్జరీ చేశారు. దాదాపు 12కిలోలు బరువు తగ్గిపోయాను. ఆ కళ తప్పింది. ఒకప్పటితో పోలిస్తే వేగం తగ్గిపోయింది. అందుకే 'సినిమాల్లో చేశాను. టీవీల్లో చేశాను. స్టేజ్‌పై అలరించాను. ఇవన్నీ చేసుకున్నానని ప్రూవ్ చేసుకుంటే సరిపోదు. అదే సమయంలో ఇంప్రూవ్ కూడా చేసుకోవాలి.' అని అంటుంటా.(మధ్యలో అలీ కలగజేసుకుని 'నువ్వు ఇంకా ఇంప్రూవ్ కావాలంటే రాజమౌళి గారు పిలిచి 'బాహుబలి 3'లో కట్టప్ప రోల్ నీకు ఇవ్వాలి'.)(నవ్వులు)

**మీ ఫ్యామిలీ గురించి?**

గుండు: మా తల్లిదండ్రులకు మేము ఐదుగురు పిల్లలం. అక్క, ఇద్దరు చెల్లెళ్లు, ఒక తమ్ముడు. నాకు ఇద్దరు పిల్లలు. దురద ృష్టవశాత్తూ ఐదేళ్ల కిందట పాప చనిపోయింది. ఆ పాప చనిపోయిన రెండేళ్ల తర్వాతనా భార్య కూడా కన్నుమూసింది. కేవలం నన్ను చూసుకునేందుకే నా కొడుకు అమెరికా నుంచి వచ్చేశాడు.

**చిన్నప్పుడు సినిమాలంటే బాగా ఇష్టమట! అయితే ఒకానొక టైమ్‌లో అస్సలు సినిమాలే చూడలేదని తెలిసింది. దాని వెనుక కథేంటి?**

గుండు: చిన్నప్పుడు బాగా సినిమాలు చూసేవాడిని. సావిత్రి గారి దర్శకత్వంలో 'మాత ృదేవత' అనే సినిమా వచ్చింది. ఆ సినిమా చూసిన తర్వాత మా నాన్న నన్ను తిట్టారు. 'నువ్వు సినిమాలు ఎక్కువ చూసేస్తున్నావ్. మంచి పద్ధతి కాదు' అని చాలా సీరియస్‌గా చెప్పారు. ఆ సినిమా 50రోజులు ఆడింది. అన్ని రోజులు మళ్లీ ఆ సినిమాకు వెళ్లలేదు. ఆయన తిట్టే సరికి భయం వేసింది. దాంతో సినిమాలు చూడటం మానేశా!

**మీ కెరీర్‌లో ఎన్నిసార్లు విదేశాలకు వెళ్లారు?**

గుండు: అమెరికా తొమ్మిదిసార్లు వెళ్లా. దుబాయ్ ఏడుసార్లు, కువైట్ మూడుసార్లు, సింగపూర్, సిడ్నీ, బ్యాంకాక్ ఒకసారి వెళ్లా.

**మీరు ఎవరింటికి ఫంక్షన్‌కు వెళ్లినా ఏదో ఒకటి తీసుకెళ్తారు ఎందుకు?**





గుండు: అది నాకు మా అమ్మ నేర్పింది. 'ఎక్కడికైనా వెళ్లినప్పుడు వట్టి చేతులతో వెళ్లకూడదు రా!' అని చెప్పింది. అదే కొనసాగుతోంది.

**ఆర్థికంగా గుండు హనుమంతరావు పరిస్థితి ఏంటి?**

గుండు: ఇటీవల నాకో ఒక సమస్య వచ్చింది. బైపాస్ సర్జరీ తర్వాత నేను కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నా. డయాలసిస్ స్టేజ్‌కు వస్తానని, డబ్బుకు ఇబ్బంది పడతానని అస్సలు వూహించలేదు. ఫస్ట్‌టైమ్ ఈ విషయం చెబుతున్నా. ఎక్కడా, ఎవరితోనూ చెప్పలేదు. సంవత్సరానికి ఆరు లక్షల రూపాయలు ఖర్చవుతోంది. ఈ మధ్యకాలంలో సినిమాలు కూడా చేయలేదు. ఇన్సూరెన్స్ కింద 'మా' అసోసియేషన్ రూ.2లక్షలు ఇస్తోంది. మిగిలిన నాలుగు లక్షల కోసం నేను కష్టపడాలి.





**ఇండస్ట్రీ నుంచి మీకు సపోర్ట్ లేదా?**

గుండు: నేను ఎవరినీ అడగలేదు. ఇవాళ నోరు తెరిచి మాట్లాడుతున్నా. 'మా' అధ్యక్షుడు శివాజీ రాజాతో చెప్పాను. హైదరాబాద్ రమ్మన్నారు.

**సినిమా ఇండస్ట్రీలో చాలా విని ఉంటారు? మరి ఏమీ జాగ్రత్త చేసుకోలేదా?**



గుండు: దానిని ద ృష్టిలో పెట్టుకునే మనకంటూ ఒకటి ఉండిపోతుందని ఇల్లు కట్టుకున్నా. ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు ఏమీ చేయడానికి లేకుండా పోయింది. పిల్లాడికి పెళ్లి చేయడానికి ఆ ఇల్లు అట్టి పెట్టా. తను మెకానికల్ ఇంజినీరింగ్ చదివాడు. ఉద్యోగంలో చేరదామనుకునేలోగా నాకు ఆరోగ్య సమస్య తలెత్తడంతో నన్ను చూసుకోవడానికి అవన్నీ వదిలేసి అమెరికా నుంచి వచ్చేశాడు. ఇంక నన్నెవరూ చూసేవాళ్ళు.(మధ్యలో అలీ కలగజేసుకుని.. 'నువ్వు కచ్చితంగా పెళ్లి సంబంధాలు చూడు.. ఉద్యోగం ఇప్పించే బాధ్యత నాది' అనడంతో గుండు హనుమంతరావు ఆనందంతో పొంగిపోయారు)

**మెరీనా బీచ్‌లో ఒకసారి జంధ్యాలగారిని తోసేశావట ఏంటి?**

గుండు: తోయడం కాదు. కబడ్డీ ఆడాం. అప్పుడు ఆయన్ను చాలా గట్టిగా పట్టేశా. నోటి వెంట కబడ్డీ.. కబడ్డీ అనడం కూడా ఆపేశారు(నవ్వులు) 'నువ్వేంటయ్యా బాబూ నన్ను ఉడుం పట్టు పట్టావ్. వదులు' అన్నారు.

**మల్లికార్జునరావుగారు నిన్ను ఒకసారి కొట్టారట!**

గుండు: సినిమా పేరు గుర్తు లేదు కానీ, లాగి పెట్టి కొట్టారు. మైండ్ బ్లాక్ అయిపోయింది. 'ఏంటి ఈయన ఇలాగ కొట్టేశాడు' అనుకున్నా.

**ఇందాక ఏదో పంచ్ డైలాగ్ చెప్పినట్టు ఉన్నావ్?**

గుండు: మామూలుగా 'ఊళ్లో వాళ్ల పెళ్లికి కుక్కల హడావుడి' అంటుంటారు దాన్ని నేను 'ఊళ్లో వాళ్ల పెళ్లికి కుక్‌ల హడావుడి'గా మార్చా.

'అదే పనిగా తలపై చేయి పెట్టకు.. ఏదైనా పని తలపెట్టు.'.. 'వండిన వంటలో కమ్మదనం అనిపించిందంటే.. వడ్డించిన వారిలో అమ్మదనం ఉండబట్టే'.. 'చెప్పు రాయకు దరిద్రం.. చెప్పుకొనేందుకు ఏదైనా రాయి.. లక్ష్మి'(మధ్యలో అలీ మాట్లాడుతూ.. వీటినే 'గుండు గుళికలు' అంటారు)

# రాజకీయ గురుసమానులు పెతకంశెట్టి

## అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు



గోపాలపట్నం/ అనకాపల్లి: దివంగత నేత పెతకంశెట్టి అప్పలనరసింహం రాష్ట్ర ఉత్తరాంధ్ర రాజకీయాలతో పాటు రాష్ట్ర రాజకీయాలలో కూడా అందెవేసిన చేయిగా తెలుగుదేశం వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుకు అత్యంత సన్నిహితునిగా మెలుగుతూ గోపాలపట్నం, పెందుర్తి ప్రాంతాలలో ఎంతోమంది నాయకులకు రాజకీయ గురువుగా మారిన పెతకంశెట్టి అప్పలనరసింహం తనకూ రాజకీయ గురుసమానులేనని అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలియజేశారు. సోమవారం పెతకంశెట్టి 82వ జయంత్యోత్సవాలలో భాగంగా గోపాలపట్నంలోగల ప్రభుత్వ విప్ గణబాబు నివాసానికి చేరుకుని అప్పలనరసింహంకు ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీలా గోవిందు మాట్లాడుతూ పెతకంశెట్టి కుటుంబానికి, తమ కుటుంబానికి అత్యంత సన్నిహిత సంబంధాలుండేవని, ఆ దివంగత నేత రాజకీయాలలో ఉన్న సమయంలో తామంతా ఆయనను చూసే ప్రజా సేవకు ఆకర్షితులయ్యామని ఆయన తోవలోనే మేమంతా ప్రజాసేవ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు మళ్లా సురేంద్ర తదితరులున్నారు.

### పెతకంశెట్టి స్వగ్రామంలో పేలు సేవా కార్యక్రమాలు

దివంగత నేత పెతకంశెట్టి అప్పలనరసింహం స్వగ్రామమైన మునగ కపాక మండలం నాగులాపల్లిలో ఆయన జయంత్యోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. సుమారు 500మందికి చీరలు పంపిణీ చేయడమే కాకుండా పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి పలు బహుమతులు ప్రదానం చేశారు. ఉత్తమ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను అంద జేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి నాయకుడు మళ్ళ సురేంద్ర మట్లాడుతూ అనకాపల్లి ప్రాంతంలో మారుమూల గ్రామమైన నాగులాపల్లిలో జన్మించిన పెతకంశెట్టి అప్పలనరసింహం గ్రామ స్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు ఎన్నో ప్రముఖ పదవులను అలంకరించారని మరింత ప్రజా సేవ నిమిత్తం విశాఖ నగరం గోపాలపట్నంలో నివాసాన్ని ఏర్పరచుకున్నారు. ఉన్నఊరును అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పంతో అప్పటికి ఆయన ఎంపీగానే అనకాపల్లి నుంచి ఎన్నుకోబడ్డారు.

స్వగ్రామానికి తన స్వీయనిధులతో ఎన్నో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేసి సొంత ఊరుని మరిచిపోలేని మహానేత పెతకంశెట్టి అని ఆయన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆడారి మంజు, సర్పంచ్ యెల్లాపు భాస్కరరావు, మళ్ళ అప్పలనాయుడు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.



# విధ్యార్ధుల ప్రతిభను ప్రోత్సహించాలి



పాయకరావుపేట :- వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విధ్యార్థులను ప్రోత్సహిస్తే ,వారే భవిష్యత్ లో దేశానికి పేరుప్రఖ్యాతులు తీసుకు వస్తారని బిబిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత,విశాఖ కెజిహెచ్ వైధ్యులు డా.బంగారయ్య అన్నారు. ఎస్ రాయవరం మండలం గుమ్మలూరు గ్రామంలో బిబిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యం లో నిర్వహిం చిన సమావేశంలో వివిధ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విధ్యార్థులకు పౌర సన్మాణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డా.బంగారయ్య మాట్లాడుతూ జీవరాశులన్నిటిలో మానవజన్మ దేవుడిచ్చిన గొప్ప వరమన్నారు. దాన్ని సార్ధకం చేసుకున్ననారు ధన్యజీవులన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్ధ ప్రయోజనాలకు స్వస్తిపలికి సమాజానికి ఎంతోకొంత సేవ చేయాలనే దృక్పధం అలవర్చు కోవాలన్నారు. తాను చిన్ననాటి నుంచే సేవాభావం అలవర్చుకుని అంకిత భావంతో పనిచేస్తున్నా నన్నారు. తన ట్రస్ట్ ద్వారా అనేక మంది ప్రాణాపాయ స్థితిలోనున్న పేదరోగులకు ఉచితవైధ్యం అందేలా చర్యలు తీసుకుంటున్నానన్నారు. అలాగే ఆర్ధికంగా ఇబ్బందులతో విధ్యను అర్ధాంతరంగా ముగించిన అనేకమంది విధ్యార్థులను గుర్తించి అటువంటి వారి విధ్యాభ్యాసం కొనసాగటానికి తనవంతు సహాయాన్ని అందిస్తున్నానన్నారు. రోజూ తనద్వారా నలుగురికీ మేలు చేస్తున్నానన్న భావన ఏర్పడితినే ఆరోజు తాను సంతృప్తిగా నిద్రిస్తా నన్నారు. రాయిగా వున్నంతవరకూ దానికి విలువ వుండదని అదే రాయికి మెరుగులు దిద్ది వజ్రంగా తీర్చిదిద్దితే దానికి విలువ పెరుగు తుందన్నారు.చిన్న వయసులోనే ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్న నేటి యువతను ప్రోత్సహిస్తే భవిష్యత్ లో వారిద్వారా దేశం అధ్భుతాలు సృష్టిస్తుందన్నారు. అటువంటివారిని ప్రోత్సహించాలని,వారిద్వారా మరికొంతమంది చైతన్యవంతులై భావితరాలకు ఆదర్శంగా నిలపటమే తన ఆంకాంక్షని సన్మానసభ ముఖ్య వుద్దేశం అదేనని డా.బంగారయ్య తెలిపారు. సమాజం,దేశం మనకేమి ఇచ్చిందని కాకుండా దేశానికి మన మేం చేశామన్నది ముఖ్యమన్నారు. అనంతరం ఈ ఏడాది జనవరి 29వ తేదీన జరిగిన జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో 3వస్థానం సంపాదించిన పాయక రావుపేట శ్రీ ప్రకాష్ కళాశాల 9వ తరగతి విధ్యార్ధి ,ఎస్ రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామానికి చెందిన టి.నాగదుర్గను మెమెంటో తో ఘనంగా సత్కరించారు. అలాగే

గత నెల 26వ తేదీన డిల్లీలో జరిగిన 69వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ సేవా పథకం సాధించిన శ్రీ ప్రకాష్

కళాశాల బివీస్సీ పైనల్ ఇయర్ విధ్యార్ధిని,ఎస్. రాయవరం మండలం ధర్మవరం గ్రామానికి చెందిన ఎ.పరమేశ్వరిని ఘనంగా సన్మానించారు. ఆఫ్రికా ఖండంలోనే 5,895 కిలోమీటర్ల ఎత్తైన కిలిమం జారో పర్వతాన్ని కేవలం 8 గంటల్లో నే అధిరోహించిన నక్కపల్లి గురు కుల పాఠశాల విధ్యార్ధిని బి.శిరీషా ను డా.బంగారయ్య తన బిబిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెమెంటో తో ఘనంగా సత్కరించి ఆమె సాహసాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయ కులు, కెజిహెచ్ , వాతావరణశాఖ ప్రొపెసర్లు, విధ్యార్ధులతోపాటు అనేకమంది ప్రజలు పాల్గొన్నారు.

# 10 లక్షల మందితో అమరావతిలో తిరుగుబాటు సభ

హైదరాబాద్ : ఏప్రిల్ 2న అమరావతిలో 10లక్షల మందితో తిరుగుబాటు మహాసభ నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడించారు. తిరుగుబాటు మహాసభ విజయవంతం కోసం రెండు విడతలుగా ప్రచార యాత్రలు చేపడతామని హైదరాబాద్‌లో అన్నారు. ఈ నెల 25న తిరుపతిలో ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో మొదటి విడత ప్రచారయాత్ర ప్రారంభించి మార్చి 1వరకు నిర్వహిస్తామని తెలిపారు. రెండో విడత ప్రచార యాత్ర మార్చి 21న చిత్తూరులో ప్రారంభించి ఏప్రిల్ 1వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న 10లక్షల మందితో తిరుగుబాటు మహాసభ నిర్వహిస్తామని వివరించారు.

ఏపీ భాజపా నేతలకు చిత్తశుద్ధి ఉంటే మోదీ, అమిత్ షాను ఒప్పించి పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టించాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. లేదంటే తిరుగుబాటు మహాసభకు భాజపాయేతర పార్టీలనే సభకు ఆహ్వానిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం 24ఏళ్లుగా సాగుతోందని, దీనికి సంకేతంగా తెలంగాణలో 24గంటల బంద్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మార్చి మొదటి లేదా రెండో వారంలో బంద్‌కు పిలుపు ఇస్తున్నట్లు చెప్పారు. బంద్ తేదీని ఈ నెల 21న ప్రకటిస్తామన్నారు.

బంద్‌కు మద్దతుగా ఈ రోజు, రేపు అన్ని రాజకీయ పక్షాల నేతలను కలుస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం కూడా కోరుతామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పాయింట్‌మెంట్ కోరుతూ ఈ రోజు లేఖ రాస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టేందుకు ఒత్తిడి తేవాలని కోరతామన్నారు. బంద్‌కు విద్యార్థి, వ్యాపార, వాణిజ్య, ఉద్యోగ సంఘాల మద్దతు కోరనున్నట్లు చెప్పారు. ఈ సంఘాలతో ఎక్కడికక్కడ వేర్వేరుగా సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 23 నుంచి బంద్ సన్నాహక సదస్సులు హైదరాబాద్‌లో ప్రారంభిస్తామని.. బంద్‌కు రెండు రోజుల ముందుగా జిల్లా కేంద్రాల్లో, ఒక రోజు ముందు అఖిలపక్షంతో కలిసి సన్నాహక సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ఏపీలో హరిబాబు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోదీపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

# టీ-20ల్లో ధోనీ సరికొత్త రికార్డు



జోహానెస్‌బర్గ్: భారత క్రికెట్ జట్టు మాజీ సారథి, వికెట్ కీపర్ మహేంద్ర సింగ్ ధోనీ అరుదైన ఘనత అందుకున్నాడు. టీ-20 ఫార్మాట్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న వికెట్ కీపర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న సంగక్కరను ధోనీ వెనక్కి నెట్టాడు. భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగిన టీ-20లో ఓ క్యాచ్ ద్వారా ధోనీకి ఇది సాధ్యమైంది.

ఆతిథ్య దక్షిణాఫ్రికాతో నిన్న జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్ హెండ్రిక్స్ (7) భువనేశ్వర్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ ధోనీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. టీ-20 ఫార్మాట్‌లో వికెట్ కీపర్‌గా ధోనీకి ఇది 134వ క్యాచ్. దీంతో ధోనీ టీ20ల్లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న వికెట్ కీపర్ల జాబితాలో ధోనీ అగ్రస్థానానికి దూసుకుపోయాడు. మొన్నటి వరకు అగ్రస్థానం లో ఉన్న శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కర (133) రెండో స్థానానికి పడిపోయాడు. టీ-20ల్లో ధోనీ ఇప్పటి వరకు మొత్తం 139 క్యాచ్‌లు అందుకున్నాడు. దినేశ్ కార్తీక్ (123), కమ్రాన్ అక్మల్ (115), రామ్‌దిన్ (108), ఓజా (106) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

# మిత్రపక్షం దాడిని తిప్పికొడతాం

## శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్ రాజు



విజయవాడ: విజయవాడలో జరిగిన భాజపా కార్యవర్గ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏపీ భాజపా నేత విష్ణుకుమార్ రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. మిత్రపక్షం దాడిని తిప్పికొట్టేందుకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. ఏపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల మొత్తాలను రెవెన్యూ లోటులో కలపడం సరికాదన్నారు. ప్రజలకు అన్ని వివరాలు తెలియజేస్తామన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకపోవడం సరికాదని అభిప్రాయపడిన ఆయన .. ప్రజల కోసం తామే ప్రతిపక్ష పాత్ర పోషిస్తామన్నారు. ఏపీ భాజపా అధ్యక్షుడు హరిబాబును ఓ మంత్రి జెంటిల్‌మెన్ కాదని వ్యాఖ్యానించడం సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ అని సంబోధించి ఏదో ఘనకార్యం సాధించినట్లు కొందరు భావిస్తున్నారని విమర్శించారు. తమకు మిస్టర్ చీఫ్ మినిస్టర్ అనే కుసంస్కారం లేదని చెప్పారు.

# నిస్వార్థ సేవకు నిలువెత్తురూపం పెతకంశెట్టి

- ఘనంగా పెతకంశెట్టి జయంతి వేడుకలు
- తండ్రి బాటలోనే తనయుడు గణబాబు ప్రజాసేవ
- భారీ రక్తదాన శిబిరానికి విశేష స్పందన
- అప్పలనరసింహం సేవలను కొనియాడిన ప్రముఖులు



విశాఖపట్నంః దివంగత నేత, శాసన, పార్లమెంట్ మాజీ సభ్యులు, వుడా మాజీ చైర్మన్‌గా ఎన్నో పదవులను అలంకరించి. నిస్వార్థ సేవకు నిజరూపమైన కీ.శే. పెతకంశెట్టి అప్పలనరసింహం 82వ జయంతి వేడుకలు నగరంలోని వివిధ ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు నగరంలోని పార్టీలకతీతంగా పలువురు ప్రముఖులు హాజరై ఆయనకు ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మృతిచేసుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక డైమండ్ పార్క్ జంక్షన్‌లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలిఘటించారు. ఈ కార్యక్రమంలో పెతకంశెట్టి అప్పలనరసింహం ఆశయాలకు అనుగుణంగా తండ్రి బాటలోనే ప్రజా సేవకు అంకితమైన ఆయన తనయుడు, ప్రభుత్వ విప్ పిజివిఆర్ నాయుడు (గణబాబు) అప్పలనరసింహం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ వుడా చైర్మన్ ఎస్.ఎ. రెహమాన్ అప్పలనరసింహం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెతకంశెట్టి కుటుంబం మొదటినుంచి ప్రజలపక్షాన నిలబడి ప్రజా సేవకై నిరంతరం అంకితమయ్యే వారని ఆయన అన్నారు. రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకుని పార్టీ పెద్దల మన్ననలు, ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని అప్పలనరసింహంతో ఆయనకున్న అనుబంధాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నారు. అనంతరం అప్పలనరసింహం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో 806 మంది పాల్గొని తమ రక్తాన్ని పంచి ఇచ్చారు. సేవా కార్యక్రమాలలో భాగంగా వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ క్రమ శిక్షణకు మారుపేరుగా నిలిచిన మా తండ్రి గారు ఆశయ సాధనకు ప్రతి నిత్యం కృషి చేస్తానని, ఆయన చూపిన బాటలో పయనిస్తానని అన్నారు. ముఖ్యంగా అట్టడుగు బడుగు, బలహీన వర్గాల వారికి తమ వంతు సహాయ సహకారాలందించే దిశగా కృషి చేస్తున్నానని గణబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ శివాజీ, లీడర్ సంపాదకుడు వి.వి. రమణమూర్తి, బి.సి. సంఘం నాయకుడు దువ్వారపు రామారావు, సాయిరామ్ పార్లర్ అధినేత తాళ్ళూరి సత్యనారాయణ, శ్రీ కృష్ణా టవర్స్ అధినేత పాలమరశెట్టి రమణ, బొడ్డేటి మోహన్, అయితంశెట్టి కోటేశ్వరరావు, దాడి వెంకట రమేష్, రెడ్డి నారాయణ రావు, పెంటకోట త్రినాధ్, అజయ్ బాబు, కార్తీక్ (కుట్ట) మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయిదు సంవత్సరాలుగా రక్తదాన శిబిరంలో పాల్గొంటున్నాను

### కార్తీక్ (కుట్ట) ఆధ్వర్యంలో 215మంది పైచిలుకు రక్తదాతలు



దివంగత **నేత, పెతకంశెట్టి అప్పలనరసింహం జయంతి వేడుకలు** నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రేటర్ విశాఖ 41వ వార్డు టిడిపి నాయకుడు కార్తీక్ (కుట్ట) ప్రత్యేకించి తమ వార్డులోని సుమారు 300 మంది యువకులను సమన్వయపరిచి గోపాలపట్నంలో అప్పలనరసింహం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి చేరుకుని ఆయన ఘనంగా నివాళులర్పించి అనంతరం యువకులతో రక్తదాన శిబిరంలో రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.సుమారు 215 మంది పైచిలుకు యువత రక్తదానం చేసి యువత గౌరవభావాన్ని చాటుకున్నారు. ఈ యువ బృందానికి అధ్యక్షత వహించిన కార్తీక్ (కుట్ట)ను ప్రభుత్వ విప్ గణబాబు తన అభినందనలు తెలియజేశారు.




# నూతన మేనేజ్‌మెంట్ ట్రైనీ ఇండక్షన్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఆర్ఐఎన్ఎల్ సియండి

గాజువాక: ఆర్ఐఎన్ఎల్ ఉక్కు కర్మాగారం 2018సం. బ్యాచ్ నూతన మేనేజ్‌మెంట్ ట్రైనీల(ఎం.టి) ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ ప్రోగ్రాంను ఆర్ఐఎన్ఎల్ సి.యం.డి పి.మధుసూధన్ సోమవారం ప్రారంభించారు. ఉక్కులో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధుసూధన్ పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగులు తమ కెరీర్లో వృద్ధి చెందేందుకు మంచి అవకాశాలు కల్పించారని అన్నారు. ఉద్యోగులకు ఆర్ఐఎన్ఎల్ ఎల్లప్పుడూ మంచి పని వాతావరణాన్ని అందిస్తుందని, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయడానికి, భద్రత చైతన్యాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. నూతన ఎం.టిలు వృత్తిలో ఉన్నత శిఖరాన్ని చేరుకోవడానికి సమయపాలన, సృజనాత్మకత, బృందవర్గాలకు ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. బిబిఆర్ వర్ధన (డిజిఎంట్రైనింగ్) మాట్లాడుతూ వివిధ విభాగాల నుండి 251 మేనేజ్మెంట్ ట్రైనీలను ఆన్‌లైన్ పరీక్షద్వారా నియమించందన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్లు పి.సి.మహాపాత్రో, కె.సి.దాస్, వి.వి.వేణుగోపాల్‌రావులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డు నమూనాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: వీరుమామ వి.టీం ఈవెంట్స్, జె.మీడియా, ఆంధ్రప్రదేశ్ టూరిజం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటర్ నేషనల్ వుమెన్ అవార్డ్సు మరియు సిల్క్ మార్క్ ట్రోఫీ నమూనాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు.

అంతర్జాతీయ స్థాయిలో రెండవసారి వి.టీం భారీఎత్తున చేపడుతున్న ఈ కార్యక్రమానికి అమెరికా, లండన్ నుండి మహిళామణులకు అంతర్జాతీయంగా అవార్డులు ఇవ్వటం సంతోష మని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

మార్చి 11వ తేదీన జరుగు ఈ కార్యక్రమం గురజాడ కళా క్షేత్రంలో జరుగుతుందని, అందరికి ఉచిత ప్రవేశమని వీ-టీం సీఈవో వీరుమామ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ మేనేజర్లు రమేష్, సునీత పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలలో గీతం జట్టు ట్రోఫీ కైవశం

సాగర్‌నగర్ : ఇటీవల పర్లాకిమిడిలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం క్రికెట్ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవశం చేసుకుందని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.

సెంచూరియన్ విశ్వవిద్యాలయం మైదానంలో జరిగిన ఈ పోటీలలో గీతం జట్టు సభ్యులు జి.కృష్ణ (కెప్టెన్), రొక్కం నవీన్, శ్రీకాంత్ రెడ్డి, డి.శ్రీరామ్, డి.ఎస్.నాగకళ్యాణ్, ఎన్.దిలీప్ కుమార్ రెడ్డి, పి.ఎస్.వి.డి.గణేశ్, వి.హెచ్.వర్ధన్ రెడ్డి, సి.హెచ్.నవీన్, పూజారి సంతోష్, పి.రోహిత్ వికాస్, జి.భాను సాయి ప్రశాంత్, ఎస్.వి.ఎస్.గంగాధర్, ఆర్.కె.గుణచంద్ర, పి.నవీన్‌కుమార్ విజయంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.







VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విజయభాను

## సంపాదకీయం

## కర్ణాటకకు ఊరట

కావేరీలోకి తగినన్ని నీరు చేరనప్పటికీ, తమిళనాడుకు నీరు విడుదల చేయాలనడం భావ్యం కాదని కర్ణాటక ప్రభుత్వం వాదించింది. ట్రిబ్యునల్ అవార్డులు, చట్టాలు అన్ని పక్షాలకు న్యాయం చేయాలె. ప్రజలు తమకు అన్యాయం జరిగిందని భావిస్తే, ఎంత బలమైన చట్టాలైనా అమలుచేయడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు కర్ణాటకకు ఊరట కలిగించడం వల్ల, తమిళనాడుకు మిగతా 177.2 టీఎంసీల జలాలు విడుదల చేస్తుందనే భరోసా ఏర్పడుతున్నది. కావేరీ జలాల పంపకం వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కర్ణాటకకు ఊరట కలిగిస్తున్నది. అయితే కావేరీ జల వివాద ట్రిబ్యునల్ కేటాయింపు విధానాన్ని న్యాయస్థానం దాదాపు గా ఆమోదించడం వల్ల తమిళనాడుకు కూడా భారీ నష్టం కలిగించినట్టు కాదు. 2007లో వచ్చి న ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి కర్ణాటక 192 టీఎంసీల (అడుగుల) నీరు వదలాల్సి ఉంది. కాగా, సుప్రీంకోర్టు తాజాగా కర్ణాటకకు తమిళనాడు వాటా నుంచి 14.75 టీఎంసీలు కేటాయించింది. దీంతో ఇక కర్ణాటక బిల్లిగుండ్లు ప్రాజెక్టు నుంచి మెట్టూరు డ్యామ్‌కు 177.2 టీఎంసీలు వదలాల్సి ఉంటుంది. మొత్తంగా చూస్తే కావేరీ జలాల నుంచి తమిళనాడు గతంలో 419 టీఎంసీల కేటాయింపు ఉండగా, ఇప్పుడు కొంచెం తగ్గి 404.25 టీఎంసీలు పొందుతుంది. కేరళకు 30 టీఎంసీలు, పుదుచ్చేరికి ఏడు టీఎంసీల కేటాయింపు యథాతథంగా ఉన్నది. తీర్పును ఏ పక్షమూ ఉల్లంఘించకూడదని ముగ్గురు సభ్యుల ధర్మాసనం స్పష్టంగా చెప్పింది. బెంగళూరు ప్రపంచ స్థాయి నగరం అనీ, నీటి అవసరాలు అనేకవిధాలుగా పెరిగాయనీ న్యాయస్థానం అభిప్రాయపడ్డది. మంచినీటి అవసరాలు అన్నిటికన్నా ప్రాధాన్యం పొందుతాయని కూడా స్పష్టంచేసింది. బెంగళూరుకు పెరుగుతున్న అవసరాలను ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదు. ఈ నగరం అరువై శాతం భూగర్భ జలాలతో తన అవసరాలు తీర్చుకుంటుందని భావించింది. కానీ, నగర జనాభా భారీగా పెరుగడం వల్ల భూగర్భ జలాలు అడుగంటాయనీ పేర్కొంటూ, బెంగళూరు నగరానికి న్యాయస్థానం 4.75 టీఎంసీల నీటిని కేటాయించింది. బెంగళూరు నగరం కావేరీ బేసిన్‌కు బయట ఉన్నది కావడం గమనార్హం. ఈ వివాదాన్ని సుప్రీంకోర్టు విచారించడానికి కేంద్రం మొదట్లో అభ్యంతరం చెప్పింది. 1956 అంతర్రాష్ట్ర జల వివాద చట్టం, రాజ్యాంగంలోని 262(2)ను ఉమ్మడిగా పరిగణనలోకి తీసుకుంటే, ట్రిబ్యునల్ అవార్డు అంతిమమని, దీనిపై అప్పీళ్ళను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించకూడదని కేంద్రం వాదించింది. కానీ కోర్టు గతంలోనే ఈ వాదనను తిరస్కరించింది. 136 అధికరణం ప్రకారం న్యాయం పొందడం రాజ్యాంగ హక్కు అనీ, శాసనంద్వారా దీనిని హరించడం సాధ్యం కాదని స్పష్టంచేసింది. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు, కర్ణాటక ప్రజలు తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందడం నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పును అర్థం చేసుకోవలసి ఉంది. పదిహేనేండ్ల పాటు ఈ కేటాయింపుల్లో మార్పులుండవని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఈ తీర్పు ప్రభావం రెండు రాష్ట్రాలలో ఉండవచ్చునని భావించి ఇప్పట్లో మార్పు ఉండదని స్పష్టంగా చెప్పి ఉంటుంది. కేటాయించిన అవసరాలకు వాడకుండా, ఇతర అవసరాలకు మళ్లించకూడదని కూడా కోర్టు స్పష్టంగా చెప్పడం గమనార్హం. ట్రిబ్యునల్ నదీజలాలను న్యాయబద్ధ ఉపయోగం ప్రాతిపదికగా పంపిణీ చేయడం సబబే అని న్యాయస్థా నం సమర్థించింది. న్యాయబద్ధత, హేతుబద్ధత అం శాలను ప్రాతిపదికగా తీసుకోవడం సబబే అని పేర్కొన్నది. భూగర్భజలాలను పరిగణనలోకి తీసుకోవడం ఇదే మొదటిసారి. ఇప్పటివరకు ట్రిబ్యునళ్లు ఈ అంశాన్ని స్పృశించలేదు. తమిళనాడులో 20 టీఎంసీల భూగర్భ జలాలను ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదని అంటూ, పది టీఎంసీలను వాడుకోవచ్చునని సుప్రీం కోర్టు పేర్కొంది. పది టీఎంసీలు భూగర్భజలాల ద్వారా తీసుకోవచ్చు కనుక, తమిళనాడుకు తగ్గించింది 4.75 టీఎంసీలేనని కోర్టు అభిప్రాయం. ట్రిబ్యునల్ అవార్డుపై ప్రధాన అభ్యంతరం కర్ణాటక నుంచి అయినప్పటికీ, తమిళనాడు, కేర ళ, పుదుచ్చేరి కూడా తమకు అన్యాయం జరిగిందని వాదిస్తున్నాయి. తాజా తీర్పు కూడా ఏ పక్షానికి పూర్తి సంతృప్తిగా ఉండక పోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఇక్కడ ప్రధానంగా నష్టపోయామని బాధపడుతున్నది కర్ణాటక. తమిళనాడు మద్రాసు రెసిడెన్సీలో భాగంగా ఉన్నప్పుడు, మైసూరు సంస్థానంతో కుదిరిన ఒప్పందం 1974 నాటికి కాలం చెల్లిపోయింది. నీటి లభ్యతకు అనుగుణంగా తమ పంటల వ్యవస్థ ఉన్నందువల్ల తమ వాటా తగ్గించకూడదనేది తమిళనాడు వాదన.



వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం పెదజాలారిపేటలో ఆదర్శగ్రామాన్ని సందర్శించారు. అక్కడున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మహిళలతో, యువకులతో సమావేశమయ్యారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజులలో వైఎస్సార్‌పార్టీ అధికారంలోకి వస్తుందని, జగన్మోహన్‌రెడ్డి సిఎంగా అందరూ చూసే రోజు దగ్గరలో వుందని చెప్పారు. జగన్ సీఎం అయినట్లయితే యువకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నీలరెడ్డి, సిటీ నాయకులు దాసరాజు, గురునాథ్, శ్రీధర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోని శివరామకృష్ణ, పోలిరెడ్డి, యూత్ అధ్యక్షులు రమణారెడ్డి, శ్రీను, ధనరాజు, ఆదినారాయణరెడ్డి, కారి శ్రీను, మంగరాజు, వాసు, వాసుపల్లి శ్రీను, సంతోష్‌కుమార్, కోటేశ్వరరావు, అశోక్, ఏసుబాబు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్వారీల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగ రాదు

**ఆర్డీవో సూర్యారావు**

నర్సీపట్నం : క్వారీల మూలంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సూర్యారావు తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. రోలుగుంట మండలం కొవ్వూరు గ్రామం దగ్గరలో ఉన్న క్వారీ పేలుళ్ల మూలంగా గ్రామంలోని ఇళ్ల గోడలు, పునాదులు బీటలు వారుతున్నాయని, పశువులు ఇబ్బంది పడుతున్నాయని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు.

దీనిపై తక్షణం విచారణ చేయాలని తాసిల్దారు అప్పల నాయుడు ను ఆదేశించారు. అదే గ్రామానికి చెందిన బైపూడి కుమారి తన వాటా భూమిని తనకు అప్పజెప్పకుండా తన అన్న ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. తాను విధవరాలైనప్పటికీ దరఖాస్తు చేసు కున్నా పించను మంజూరు కాలేదని కూడా విన్నవించుకోగా ఈ విషయమై విచారణ జరిపి వెంటనే న్యాయం చేయా ల్సిందిగా తహసీల్దార్‌ను ఆదేశించారు.

భూ తగాదాలు, సరిహద్దు తగాదాలు, పిత్రార్జిత పంపకాలు మొదలైన వాటిపై దరఖాస్తులు వచ్చాయి కార్యక్రమంలో పరిపాలనా ధికారి వి. ప్రకాశరావు, నర్సీపట్నం, రోలుగుంట తహ సీల్దార్‌లు వి.వి.రమణ, పి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హోండా ప్రీమియం లీగ్ విజేత శ్రీకాకుళం




భీమునిపట్నం : భీమిలి ఉడా మైదానంలో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల హోండా షోరూంల ఉద్యోగుల డ్రీమ్ ప్రిమియం లీగ్ క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ పోటిల్లో శ్రీకాకుళం త్రిష హోండా జట్టు ట్రోఫీని కైవసం చేసుకుంది.ఈ పోటిల్లో విశాఖపట్నం జిల్లా నుండి నాలుగు జట్టులు,విజయనగరం జిల్లా నుంచి ఒకటి ,శ్రీకాకుళం జిల్లా నుంచి రెండు జట్టులు పాల్గొగా నాకౌట్ పద్ధతిలో ఈ పోటీలు నిర్వహించారు.ఫైనల్ పోటీలలో విశాఖ రాదేశ్యామ్, శ్రీకాకుళం త్రిష జట్టులు పాలుగున్నాయి.ఇందులో శ్రీకాకుళం చెందిన త్రిష హోండా షోరూం జట్టు గెలుపొందింది. ఈ కార్యక్రమంలో హోండా షోరూం ప్రతి నిధులు సాయి తేజ,వీరేంద్ర పాటిల్,వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడలో పర్యటించిన ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి : రాష్ట్రంలో 3 లక్షల మంది ఎస్సీ కులస్థులకు రుణాలు మంజూరు చేసిన ఘనత చంద్రబాబుదేనని ఎమ్మెల్యే పీలా అన్నారు. సోమవారం ఉదయం పట్టణంలో దళితవాడలైన అంబేద్కర్‌నగర్, అరుంధతి నగర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ముందుగా డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్, బాబుజగద్దీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో గల ఎస్సీ, నిరుద్యోగ యువతీయువకులకు, బ్యాంకులు రుణాలందించేందుకు ఆలస్యం చేస్తే వారికి హామీగా తానుంటానన్నారు. ఎస్టీ కులస్థుల వివాహం నిమిత్తం 50 వేల రూపాయల ఆర్థిక సహాయం కూడా తెలుగుదేశం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇప్పటికే నియోజకవర్గంలో చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీశ్వరరావు, డాక్టర్ కెకెవిఎ నారాయణరావు, కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకె జోగినాయుడు, బుద్ధ శ్రీను, కర్రి మల్లేశ్వరరావు, బొడ్డేడ మురళీ పాల్గొన్నారు.

## 30 కేజీల గంజాయి పట్టివేత



పట్టుబడిన గంజాయి నిందితులతో పోలీసులు

రోలుగుంట : మండలంలో ఒడ్డిప జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారుజామున పెట్రోలింగ్ జరపగా ఆటోలో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా పట్టుబడినట్లు రోలుగుంట ఎస్సై హరికృష్ణ తెలిపారు. ఏపి31టిజె 0171 నెంబరు గల ఆటోలో 30కేజీల గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఈ గంజాయి రవాణాలో సంబంధం ఉన్న ఆటో ముందు వెళ్తున్న ఏపి27డి 3789 మారుతి సుజికి కారును కూడా పట్టుకున్నామన్నారు. వీరి వద్ద 30 కేజీల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లా రౌతలపూడి మండలం జనార్ధన్ పట్నంకు చెందిన చిమ్మి చంద్రరావు, శంకవరం మండలం కొట్టంగి గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్రీనులను పట్టుపడగా గంజాయి కొనుగోలు చేసే యాజమాని దుంగా మాణిక్యం పరారైనట్లు ఎస్సై తెలిపారు.

## సమయం

## డబ్బుకు లోకం దాసోహం

డబ్బు జబ్బు భలే ప్రమాదం
లోకమంతా డబ్బు చుట్టునే పరిభ్రమణం
డబ్బు తోనే జీవితమన్న భావన
డబ్బుంటేనే విజయమన్న ఆలోచనా ధోరణి
మానవులను మార్చేస్తోంది డబ్బు యంత్రాలుగా
అనుక్షణం డబ్బే లోకంగా బ్రతుకుతుంటే
మానవతా విలువలు, మమతానుబంధాలు
ఆప్యాయతలు, కుటుంబ విలువలు
అన్నీ అవుతున్నాయి సమాధి
డబ్బుకు లోకం దాసోహం
కాగితాల వెనుక మానవుల
స్వస్వరూపం మటుమాయం
నైతిక విలువలకు త్రిలోదకాలిచ్చి
అక్రమ మార్గాల వెంట సంపాదన బహు ప్రమాదం
ప్రతీ పైసా వెయ్యింతల కష్టాన్ని
వసూలు చేసి మరీ వెళుతుంది
సక్రమ మార్గమందు న్యాయార్జితం
లక్ష రెట్లు సుఖాన్ని తృప్తిని ఇస్తుంది
క్షణిక లోభాలకు తలొగ్గి
పేరాసతో డబ్బుకు కక్కుర్తి పడితే
అధ:మ పాతాళానికి పతనం

... కవిత రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: పంచమి రా.2.51; రేవతి మ.12.44; వర్జ్యం లేదు. — **మంగళవారం 20-02-2018**

**మేషం** : భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు సమసిపోతాయి. ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది.

**వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది.

**మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు.

**కర్కాటకం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి.

**కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

**ధనుస్సు** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

**మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.

**కుంభం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్, కంప్యూటర్ రంగాల వారికి ఆశాజనకం. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి.

**మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.



## విశ్వసిస్తేనే భగవద్దర్శనం

## సంకీర్తన

భగవంతుడు సాధు రక్షణార్థం, ధర్మ సంస్థాపనార్థం ఏ రూపంలోనైనా గోచరించగలడు. అదే భగవంతుని అవతార విశిష్టత. ఆయనను సంపూర్ణంగా విశ్వసించకపోతే బాధపడక తప్పదు. విశ్వసిస్తే ఆత్మగత సంబంధం ఏర్పడుతుంది. దేవుడి శక్తి మనలో నిండి ఉంటుంది. కనుక అప్పుడు ఎవరిలోనైనా దైవత్వం కనపడుతుంది. ఇలాంటి భావం అందరిలో ఏర్పడకపోవడానికి కారణం, దేవుడు లేడని కాదు మనకు దేవుడు కనపడాలన్న కోరిక బలంగా లేకపోవడం. కోరికలు మహారాజును కూడా కటిక పేదవాడిగా మార్చగలవు. కనుక భక్తులు కోరికలకు దూరంగా భగవంతుడికి దగ్గరగా ఉండేందుకు ప్రయత్నించాలి. మనకు అవసరమైనవన్నీ భగవంతుడే అడక్కుండా సమకూరుస్తాడు. మనం కోరుకున్న కోరికలలో ఏవైనా తీరలేదంటే అవి మనకు మేలు చేయనివని దేవునికి అనిపించి ఉండాలి. అందుకే పరమాత్మ మనకు అనుగ్రహించ లేదని తెలుసుకోవాలి. ఈనాడు భగవంతుని గురించి వినడానికి ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. అయినా వారిలోని అశాంతిని పారదోలుకోలేకుండా వున్నారు. ఎన్నో ఉపదేశాలు వింటున్నారు. ఎన్నో సేవాకార్యక్రమాలు వ్యక్తిగతంగా, సామాజిక పరంగా చేస్తున్నారు. అయినా వారిలో శాంతి లేదు. వినడమొక్కటే సరిపోదు. భక్తితో భగవంతుడిని సేవించినప్పుడే బ్రతుకు పునీతమవుతుంది.

మనఃపూర్వకంగా భగవంతుణ్ణి ధ్యానించే వారికి అసంతృఎప్తి అనేది వుండదు. తన గురించి మనకెంత తెలుసునని ఆయన ఆలోచించడు, ఆయనకోసం మనమెంత తపిస్తున్నామనేదే ఆయన వీక్షణ. దేవుడు మన భక్తి విషయంలో సదా మేల్కొనేట్టుగా మన పూజలు వుండాలి. అంతేగానీ ఉన్నాడో లేడోనని పదిమందిని పోగేసి మీమాంసలు చేయవద్దు. సంశయాత్ములకు భగవంతుడు సందేహాస్పదుడే! దైవ కార్యాలకు వచ్చే విఘ్నాలను దైవమే పోగొట్టాలి.

తన శక్తి పైన గాక పరమాత్మ శక్తి పైన ఆధారపడి జీవించే వాడు భక్తుడు. మూడవ నేత్రం ముక్కంటికే గాదు, మనుష్యులందరికీ ఉంది. అదే జ్ఞాన నేత్రం. ఎవరికి జ్ఞాననేత్రం తెరుచుకుంటుందో వారు గర్వాన్ని దగ్ధం చెయ్యగలరు.

సర్వం జ్ఞాన ప్లవే నైవ వృజినం సంతరిష్యసి జ్ఞానమనే తెప్పచే పాపరాశిని దాటగలవని శ్రీకృష్ణుడు గీతలో బోధించాడు. భగవంతుని యందు సంపూర్ణ విశ్వాసం వుంచిన వాడికి జగమంతా వెలుగులే!